


# ఎల్లో సింగం
YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 306 | పేజీలు 14 | వెల 4/- | సోమవారం 20 అక్టోబర్ 2025





# ఏఐకి చిరునామాగా ఏపీ



*విజ్ఞానంతో, విజన్‌తో, వేగంతో! ప్రపంచానికి ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) హబ్‌గా మారుతున్న ఈ రాష్ట్రం, గూగుల్ వంటి ప్రపంచ దిగ్గజాల దృష్టిని ఆకర్షిస్తూ అభివృద్ధి వైపు దూసుకుపోతోంది. గూగుల్ వంటి మహా సంస్థలు మన విశాఖకు వస్తుండటం కేవలం ఆర్థిక విజయం కాదు, మన తెలివితేటల, సాంకేతిక సామర్థ్యాలపై ప్రపంచం ఉంచిన నమ్మకం. జీఎస్టీ సంస్కరణలతో ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ. 15,000 ఆదా. మీరు ఇచ్చిన ఓటుతో రాష్ట్రాన్ని పీడించిన రాక్షస పాలనను తుడిచిపెట్టాం. ఇక మీదట మీ కుటుంబం ముందుకు వెళ్లే ప్రతీ అడుగులో ప్రభుత్వం తోడుగా ఉంటుంది. ప్రతి ఇంట్లో ఓ పారిశ్రామికవేత్త ఎదగాలి – ప్రతి యువతలో ఓ నాయకుడు అవతరించాలి.*

- సీఎం చంద్రబాబు నాయుడు

- గూగుల్ ఏఐ డాటా సెంటర్‌పై విమర్శలకూ గట్టి కౌంటర్
- జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రతి కుటుంబానికి రూ.15,000 ఆదా
- వైకుంఠపాళి కాదు... అభివృద్ధే మార్గం
- రాక్షస పాలనకు ముగింపు.. ఓటుతో ప్రజల తీర్పు
- ప్రతి ఇంట్లో పారిశ్రామికవేత్త.. ప్రతి తెలివికి చిరునామా ఏపీ
- విజయవాడ పున్నమి ఘాట్‌లో దీపావళి వేడుకల్లో సీఎం పాల్గొనడం
- బీసెంట్ రోడ్‌లో చిరు వ్యాపారులతో సీఎం చంద్రబాబు ప్రత్యక్ష సంభాషణ
- ఇచ్చిన హామీల అమలులో స్పష్టమైన సంకల్పం



రాష్ట్ర ప్రజలందరికీ సీఎం

## దీపావళి శుభాకాంక్షలు

పరబ్రహ్మ స్వరూపంగా భావించే దీపాన్ని ఆరాధించే పవిత్ర దినం – దీపావళి. చీకట్లపై వెలుగుల విజయం, అజ్ఞానంపై జ్ఞాన ప్రభ – అదే దీపోత్సవం. ఈ పవిత్ర దినాన్ని పురస్కరించుకుని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా మనస్సు నిండిన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

“లోకాన్ని పీడించిన నరకాసురుడనే రాక్షసుని – శ్రీకృష్ణ, సత్యభామ కలిసి నశింపజేసిన రోజు ఇది. చీకటి పాలనకు ముగింపు, వెలుగు మార్గానికి ఆహ్వానం అందించే పర్వదినం దీపావళి. ఈ పండుగ ప్రతి ఇంటిలో ఆనందం నింపాలని, ప్రతి హృదయంలో ఆశ నూరాలని, ప్రతి గ్రామంలో అభివృద్ధి వెలుగు జ్వలించాలని ఆకాంక్షిస్తున్నాను,” అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

అంతేగాక, “ఇది కేవలం పండుగ మాత్రమే కాదు.. ఇది ఒక సంకేతం.. వెలుగుల వైపు పయనానికి ప్రారంభ బిందువు. దీపావళి వెలుగులా మన రాష్ట్ర భవిష్యత్తు ప్రకాశించాలి,” అని విజన్‌ను ప్రజలతో పంచుకున్నారు.

## టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్బానాయుడు మృతి

- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ దిగ్భ్రాంతి

## చర్చలు.. నిర్ణయాలు.. మార్గదర్శకత్వం

- విశాఖ సదస్సు లక్ష్యం: సీఎం

- పెట్టుబడులకు కాకుండా పాలసీలకు కూడా వేదిక
- ఏపీ - ఏఐకి చిరునామా కావాలన్న చంద్రబాబు దిశానిర్దేశం
- నాలెడ్జ్ షేరింగ్, మేధోమథనానికి సన్నద్ధత
- గూగుల్‌తో ప్రారంభం... గ్లోబల్ దిశగా ఏపీ
- వన్ ఫ్యామిలీ వన్ ఏఐ.. నూతన ఆలోచనల సంకల్పం
- విశాఖలో నవంబరు 14,15 తేదీల్లో భాగస్వామ్య సదస్సు నిర్వహణపై సీఎం చంద్రబాబు సమీక్ష

అందరం కలిసికట్టుగా

## రాష్ట్రాన్ని పునర్నిర్మించుకుందాం

- మళ్లీ తెలుగువారు గర్వంగా తలెత్తుకునే పరిస్థితి రావాలి
- చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు ఎన్ఆర్ఐలు అండగా నిలిచారు
- ఏపీకి గత 16 నెలల్లోనే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి
- కేంద్ర సహకారం వల్ల గూగుల్ సిటీ రాష్ట్రానికి వచ్చింది
- ఆంధ్ర రాష్ట్రం కోసం ఎన్ఆర్ఐలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలి
- ఆస్ట్రేలియా తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి నారా లోకేష్



# ఏఐకి చిరునామాగా ఏపీ




- గూగుల్ ఏఐ డాటా సెంటర్‌పై విమర్శలకూ గట్టి కౌంటర్
- జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రతి కుటుంబానికి రూ.15,000 ఆదా
- వైకుంఠపాళి కాదు... అభివృద్ధే మార్గం
- రాక్షస పాలనకు ముగింపు.. ఓటుతో ప్రజల తీర్పు
- ప్రతి ఇంట్లో పారిశ్రామికవేత్త.. ప్రతి తెలివికి చిరునామా ఏపీ
- విజయవాడ పున్నమి ఘాట్‌లో దీపావళి వేడుకల్లో సీఎం
- బీసెంట్ రోడ్‌లో చిరు వ్యాపారులతో సీఎం చంద్రబాబు ప్రత్యక్ష సంభాషణ
- ఇచ్చిన హామీల అమలులో స్పష్టమైన సంకల్పం

**విజయవాడ, అక్టోబర్ 19(ఎల్లో సింగం):** విశాఖపట్నానికి గూగుల్ ఏఐ డాటా సెంటర్ రావడాన్ని జీర్ణించుకోలేని కొందరు మూర్ఖులు రాజకీయ కక్షతో అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని, అటువంటి వారి మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ఏర్పాటు వల్ల 12 దేశాలకు సేవలు అందుతాయన్నారు. గూగుల్ సంస్థ అమెరికా వెలుపల, విదేశాల్లో పెడుతున్న అతి పెద్ద పెట్టుబడి కూడా ఇదే కావడం గర్వకారణమన్నారు. హైదరాబాద్ అభివృద్ధి వల్ల దేశంలో అత్యధిక తలసరి ఆదాయం అక్కడి నుంచే వస్తోందని, ఇప్పుడు ఏపీలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. ఏపీని ఏఐకి చిరునామాగా మారుస్తామని స్పష్టం చేశారు. ఏఐ వల్ల రాబోయే పదేళ్లలో ఊహించని అభివృద్ధి రాష్ట్రంలో జరగుతుందని సీఎం చంద్రబాబు చెప్పారు. ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్త తయారుకావాలని... ప్రపంచంలోనే తెలివైన వారికి చిరునామాగా ఏపీ ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపారు. విజయవాడ పున్నమి ఘాట్‌లో సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన దీపావళి వేడుకల్లో సతీసమేతంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. అనాథ పిల్లలతో కలిసి క్రాకర్ షోను వీక్షించారు. అనంతరం సభను ఉద్దేశించి సీఎం చంద్రబాబు ప్రసంగించారు.

## రాక్షసుణ్ని ప్రజలు ఓటుతో తరిమేశారు

ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని పట్టి పీడించిన రాక్షసుణ్ని ప్రజలు ఓటు ఆయుధంతో తరిమేశారని, ఎన్డీఏ కూటమిని 94 శాతం స్ట్రైక్ రేటుతో గెలిపించారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 'వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కేంద్ర ప్రభుత్వం ఆక్సిజన్ అందించింది. రాష్ట్రంలో మళ్లీ వైకుంఠపాళి వద్దు. డబుల్ ఇంజన్ సర్కారుతో అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందుతోంది. 2019-24 మధ్య ప్రజలెవరూ సంతోషంగా పండుగలే జరుపుకోలేదు. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక ప్రజలంతా సుఖంగా ఉన్నారు. జీఎస్టీ సంస్కరణల ఉత్సవాలు దసరాతో ప్రారంభించి దీపావళి వరకూ నిర్వహిస్తున్నాం. సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతోంది. జీఎస్టీ వల్ల ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.15 వేలు ఆదా అవుతోంది. దీపావళి పండుగ ఒక సందేశం ఇస్తుంది. నరకాసురుడు సమాజాన్ని అతలాకుతలం చేస్తే శ్రీ కృష్ణుడు ఆ రాక్షసుణ్ణి వధించి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాడు. అదే దీపావళిగా జరుపుకుంటున్నాం' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## ఇచ్చిన హామీలు నిలబెట్టుకున్నాం

'15 నెలల్లో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాం. తల్లికి వందనం, పింఛన్లు, స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, దీపం 2 , అన్న క్యాంటీన్లు, అన్నదాత సుఖీభవ, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం వంటి హామీలన్నీ అమలు చేశాం. ఎన్ని ఇబ్బందులున్నా ఉద్యోగులకు దీపావళి సందర్భంగా ఒక డీఏ ఇవ్వాలని నిర్ణయించాం. పోలీస్ సోదరులకు ఒక సరెండర్ లీవ్ ఇస్తున్నాం. ఆర్టీసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తున్నాం. 4వ తరగతి ఉద్యోగుల గౌరవం పెంచేలా రీ డిజిగ్నేట్ చేస్తాం. ఉద్యోగుల హెల్త్ కార్డుల సమస్య సహా ఇతర సమస్యలను కూడా పరిష్కరిస్తున్నాం. తెలుగుజాతి ప్రపంచంలో అగ్రస్థానంలో ఉండాలని కోరుకుంటున్నాను. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ 25 ఏళ్లు పూర్తిచేసుకున్నారు. మోదీ సారధ్యంలో మనదేశం 2047 నాటికి ప్రపంచంలోనే నెంబర్ వన్ ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకుంటుంది. 2047 నాటికి దేశంలోనే ఏపీ నెంబర్ వన్‌గా నిలుస్తుంది. 'అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పున్నమి ఘాట్‌లో నిర్వహించిన క్రాకర్ షోను అనాథ పిల్లలతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు వీక్షించారు.

## బీసెంట్ రోడ్డులో సీఎం

దీపావళీ వేడుకలకు హాజరయ్యే ముందు బీసెంట్ రోడ్డులో సీఎం చంద్రబాబు పర్యటించారు. పలువురు చిరు, వీధి వ్యాపారులు, జనరల్ స్టోర్, చెప్పుల షాపు నిర్వాహకులతో మాట్లాడారు. జీఎస్టీ తగ్గింపు కారణంగా వస్తువుల ధరల తగ్గుదలను గురించి ఆయా వర్గాల వారిని అడిగి తెలుసుకున్నారు. చింతలపూడి దుర్గారావు అనే వీధి వ్యాపారితో సీఎం చంద్రబాబు మాట్లాడారు. తాను ప్రమిదలు, జ్యూట్ బ్యాగులు విక్రయిస్తానని తెలిపారు. ఆయనకున్న సమస్యలను గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. మరో వీధి వ్యాపారి యక్కలి బాలకృష్ణతో మాట్లాడారు. చదలవాడ వెంకటకృష్ణారావు అనే చెప్పుల షాపు యజమానితో మాట్లాడారు. వ్యాపారం నడుస్తున్న తీరు, చెప్పులపై జీఎస్టీ ఏ మేరకు తగ్గింది, విక్రయాల గురించి అడిగి తెలుసుకున్నారు. బట్టల షాపునకు వెళ్లి అందులో సేల్స్ గర్ల్‌గా పనిచేస్తోన్న గొడవర్తి లక్ష్మీ అనే మహిళతో ముఖ్యమంత్రి మాట్లాడారు. అనంతరం కిరాణా షాపు వద్దకు వెళ్లి నిర్వాహకుడు బొడ్డు శ్రీనివాస్‌తో చంద్రబాబు ముచ్చటించారు. నిత్యవసర వస్తువులపై జీఎస్టీ తగ్గింపు ఎంత వరకు ఉందని, ధరల వ్యత్యాసం గతానికి ఇప్పటికీ ఉన్న తేడా ఏ మేరకు ఉన్నాయనే అంశాన్ని సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బీసెంట్ రోడ్‌కు వచ్చిన పలువురు కొనుగోలు దారులనూ సీఎం పలకరించారు. వారితో ఫోటోలు దిగి ముందస్తు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.












# చర్చలు.. నిర్ణయాలు.. మార్గదర్శకత్వం

## - విశాఖ సదస్సు లక్ష్యం

- పెట్టుబడులకు కాకుండా పాలసీలకు కూడా వేదిక
- ఏపీ - ఏఐకి చిరునామా కావాలన్న చంద్రబాబు దిశానిర్దేశం
- నాలెడ్జ్ షేరింగ్, మేధోమథనానికి సన్నద్ధత
- గూగుల్‌తో ప్రారంభం... గ్లోబల్ దిశగా ఏపీ
- వన్ ఫ్యామిలీ వన్ ఏఐ.. నూతన ఆలోచనల సంకల్పం
- విశాఖలో నవంబరు 14,15 తేదీల్లో భాగస్వామ్య సదస్సు నిర్వహణపై సీఎం చంద్రబాబు సమీక్ష



**అమరావతి, అక్టోబరు 19(ఎల్లో సింగం):** ఈ ఏడాది నవంబరు 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సులో పెట్టుబడులతో పాటు పాజిటివ్ పాలసీ మేకింగ్‌పై కూడా చర్చ జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభిప్రాయం వ్యక్తం చేశారు. కేవలం పెట్టుబడులు, ఒప్పందాలకే పరిమితం కాకుండా నాలెడ్జ్ షేరింగ్, వివిధ అంశాలపై మేధోమథనం జరిగేలా కార్యాచరణ చేపట్టాలని సీఎం ఆదేశించారు. సీఎం క్యాంపు కార్యాలయంలో ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ భాగస్వామ్య సదస్సు నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు పరిశ్రమల శాఖా మంత్రి టీజీ భరత్, ఆ శాఖ ఉన్నతాధికారులు, ఈడీబీ అధికారులు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్సు ద్వారా భారత పరిశ్రమల సమాఖ్య డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, సీఐఐ ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సులో దావోస్ తరహాలోనే పెట్టుబడిదారులు, పాలసీమేకర్ల మధ్య చర్చలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పెట్టుబడులు, ఎంఓయూలకు మాత్రమే పరిమితం కాకుండా నాలెడ్జ్ షేరింగ్ కోసం కూడా ప్లీనరీ సెషన్లు, బ్రేకవుట్ సెషన్లు నిర్వహించాలని సూచించారు. అంశాల వారీగా చేపట్టే ఈ సెషన్లలో విధానాలపై మేధోమథనం జరిగితే పరిశ్రమలకు, ప్రభుత్వానికి, ప్రజలకు మేలు జరుగుతుందని సీఎం స్పష్టం చేశారు. ఏఐ ఫర్ గుడ్, సెమీ కండక్టర్స్, ఆరోగ్య రంగం, ఇన్నోవేషన్, ఆర్ అండీ, స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్ టెక్ లాంటి అంశాలపై సదస్సులో చర్చించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్, చైన్ లింకేజ్‌తో పాటు నాణ్యమైన ఉత్పత్తుల తయారీ లాంటి అంశాలపై చర్చించాలన్నారు. లాజిస్టిక్స్ రంగంలో రహదారులు, అంతర్గత జలరవాణా, వేర్ హౌస్, కోల్డ్ స్టోరేజీలు లాంటి అంశాలతో పాటు అగ్రిటెక్, రేర్ ఎర్త్ మినరల్స్‌లో విలువ జోడింపు, స్వచ్ఛ ఆంధ్రా, సర్క్యులర్ ఎకానమీ, పీ4 లాంటి అంశాలపై కూడా చర్చించేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం స్పష్టం చేశారు.

### అంతర్జాతీయ స్థాయి కార్యక్రమంగా భాగస్వామ్య సదస్సు

పారిశ్రామిక ప్రగతికి ప్రభుత్వ పాలసీలే కీలకం అవుతాయని, ప్రస్తుతం ఏపీలో అమలు చేస్తోన్న నూతన పారిశ్రామిక విధానాల ద్వారా గూగుల్ లాంటి దిగ్గజ ఐటీ కంపెనీలు ఏపీలో భారీ పెట్టుబడులతో ముందుకు వచ్చాయని సీఎం అన్నారు. 15 బిలియన్ డాలర్ల అతిపెద్ద పెట్టుబడితో గూగుల్ సంస్థ విశాఖలో డేటా ఏఐ హబ్ ఏర్పాటు చేస్తోందన్నారు. గూగుల్ రాకతో విశాఖ హ్యాపెనింగ్ సిటీగా మారిందన్నారు. సానుకూల విధానాలతోనే వాణిజ్యం, పరిశ్రమలు పెట్టుబడులతో ముందుకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. అప్పుడే సంపద సృష్టికి ఆస్కారం కలుగుతుందని సీఎం వ్యాఖ్యానించారు. పరిశ్రమలకు అవసరమైన మానవ వనరుల నైపుణ్యం నిరంతర ప్రక్రియగా ముందుకుసాగాలని అన్నారు. మానవ వనరులే మనకు ఉన్న అతిపెద్ద మూలధనం అని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. వీటన్నిటిపైనా భాగస్వామ్య సదస్సులో చర్చ జరగాలని సీఎం పేర్కొన్నారు. విశాఖలో జరిగే సీఐఐ సదస్సుకు హాజరయ్యే వారికి హోం స్టేలో వసతి కల్పించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. దేశ విదేశీ కంపెనీల ప్రతినిధులతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన సీఎంలు, మంత్రులను, నిపుణులను కూడా ఈ సదస్సుకు ఆహ్వానించాలని సీఎం స్పష్టం చేశారు. జాతీయ స్థాయిలో ఉన్న విశ్వవిద్యాలయాలు, ప్రముఖ విద్యా సంస్థలు కూడా హాజరయ్యేలా చూడాలని అన్నారు. దేశ ప్రయోజనాలు ఆశించి అంతర్జాతీయస్థాయి కార్యక్రమంగా ఈ భాగస్వామ్య సదస్సును ఏపీ నిర్వహిస్తుందని సీఎం స్పష్టం చేశారు. సదస్సులో చర్చించాల్సిన వివిధ అంశాలపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ లాంటి కార్యక్రమాలు కూడా అనుసంధానించాలని ముఖ్యమంత్రి అన్నారు. వన్ ఫ్యామిలీ వన్ ఏఐ తరహాలో ఏపీ టూ ఏఐ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం సూచించారు. భాగస్వామ్య సదస్సులో ఏపీలో వనరులు, పెట్టుబడి అవకాశాలను వివరించేలా ప్రజంటేషన్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఎకనామిక్ కారిడార్లు, పారిశ్రామిక క్లస్టర్లు, అమరావతి బ్లూ గ్రీన్ కేపిటల్, వాటర్ సెక్యూరిటీ, ఫ్యూచరిస్టిక్ వర్క్ ఫోర్స్, సుపరిపాలనలో టెక్నాలజీ అనుసంధానం లాంటి అంశాలను ప్రస్తావించాలని పేర్కొన్నారు. 21వ శతాబ్దం భారత్‌దే అన్న విధానంలో ప్రజంటేషన్ ఉండాలని సీఎం దిశానిర్దేశం చేశారు.

# ప్రజల్లోకి ముఖ్యమంత్రి!

## బీసెంట్ రోడ్డులో చంద్రబాబు ప్రత్యక్షంగా సమస్యలు ఆరా






**విజయవాడ, అక్టోబర్ 20(ఎల్లో సింగం):** విజయవాడ బీసెంట్ రోడ్డులో ఆదివారం సాయంత్రం ఓ ప్రత్యేక దృశ్యం చోటు చేసుకుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల్లోకి నేరుగా వచ్చారు. చిరు వ్యాపారులు, వీధి వ్యాపారులు, జనరల్ స్టోర్లు, చెప్పుల షాపులు, కిరాణా దుకాణాలు – ఇలా అనేక రంగాల ప్రజలను వ్యక్తిగతంగా కలిసిన ముఖ్యమంత్రి, జీఎస్టీ సంస్కరణల ప్రభావం ఎలా ఉందో తెలుసుకున్నారు. వస్తువుల ధరలు వాస్తవంగా తగ్గాయా? వ్యాపార వృద్ధి సాధ్యమవుతోందా? అనే ప్రశ్నలు అడిగి, వారికి ఎదురవుతున్న సమస్యలను ఓపికగా వినిపించారు. చింతజపూడి దుర్గారావు అనే వీధి వ్యాపారి తన ప్రమిదల వ్యాపారం గురించి వివరించగా, చెప్పుల షాపు యజమాని చదలవాడ వెంకటకృష్ణారావుతో వ్యాపార స్థితిగతులు చర్చించారు. కిరాణా షాపుదారుడు బొడ్డు శ్రీనివాస్, బట్టల షాపు సేల్స్‌గర్ల్ గొడవర్తి లక్ష్మీ వంటి ప్రజాప్రతినిధుల తరహాలో మాట్లాడిన ముఖ్యమంత్రి, ప్రజల సమస్యలపై సమగ్ర అవగాహన ఏర్పరుచుకున్నారు. అనంతరం రోడ్డుపై ఉన్న కొనుగోలుదారులతో మమేకమై, వారి అభిప్రాయాలు తెలుసుకుని, సెల్ఫీలకు కూడా పోజ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. పాలన ప్రజల వరకే పరిమితం కావాలని, కార్యాచరణ నేరుగా ప్రజల జీవితాల్లోకి చొచ్చుకుపోవాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చేపట్టిన ఈ ప్రజాపర్యటన ప్రశంసలందుకుంటోంది.

# టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్బానాయుడు మృతి

## - సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ దిగ్భ్రాంతి



**అమరావతి, అక్టోబర్ 20(ఎల్లో సింగం):** టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఆగ్రోస్ కార్పొరేషన్ ఛైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు మృతిపట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ఆసుపత్రిలో చికిత్స అనంతరం సుబ్బానాయుడు త్వరగా కోలుకుని తిరిగి వస్తారనుకున్నాను. అయితే ఆయన అకాలవిఛిన్న వార్త మనసును కలచివేస్తోంది," అని పేర్కొన్నారు.

కావలి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి సుబ్బానాయుడు గారు చేసిన త్యాగం, నిబద్ధత మరువలేనిదని సీఎం కొనియాడారు. "అంకితభావంతో పని చేసిన నాయకుణ్ని కోల్పోవడం పార్టీకి తీరనిలోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను," అన్నారు. సుబ్బానాయుడు కుటుంబానికి, బంధువులకు సీఎం చంద్రబాబు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీ తరఫున కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.

ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురైన ఆయనను మణిపాల్ ఆసుపత్రిలో సందర్శించిన మంత్రి లోకేష్ అక్కడి వైద్యులతో ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.. త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించాను... కానీ అది జరగకపోవడం అత్యంత బాధాకరం," అని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు.

## అందరం కలిసికట్టుగా..

# రాష్ట్రాన్ని పునర్నిర్మించుకుందాం

- మళ్లీ తెలుగువారు గర్వంగా తలెత్తుకునే పరిస్థితి రావాలి
- చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు ఎన్ఆర్ఐలు అండగా నిలిచారు
- ఏపీకి గత 16 నెలల్లోనే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి
- ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నాం
- కేంద్ర సహకారం వల్ల గూగుల్ సిటీ రాష్ట్రానికి వచ్చింది
- ఆంధ్ర రాష్ట్రం కోసం ఎన్ఆర్ఐలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలి
- ఆస్ట్రేలియా తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి నారా లోకేష్




**సిడ్నీ/ఆస్ట్రేలియా, అక్టోబర్ 19(ఎల్లో సింగం):** అందరం కలిసికట్టుగా రాష్ట్రాన్ని పునర్ నిర్మించుకుందాం. మళ్లీ తెలుగువారు గర్వంగా తలెత్తుకునే పరిస్థితి రావాలి. ఆంధ్ర రాష్ట్రం కోసం ఎన్ఆర్ఐలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ ప్రాంగణంలోని బ్రూవర్స్ పెవిలియన్ నోబుల్ డైనింగ్ రూమ్ లో ఏపీ ఎన్ఆర్ టి ఆధ్వర్యంలో జరిగిన ఆస్ట్రేలియా తెలుగు డయాస్పోరా సమావేశానికి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఏ దేశానికి వెళ్లినా తెలుగువాళ్లు కనిపిస్తారు. ఈ ప్రపంచంలో తెలుగు వాళ్ళు లేని దేశం ఏదీ లేదు. అమెరికా నుంచి ఆస్ట్రేలియా వరకు మనదే డామినేషన్. నేను ఎయిర్ పోర్ట్ దగ్గర నుంచి చూస్తున్నాను. ఆస్ట్రేలియా ప్రభుత్వం కూడా ఒక ఆఫీసర్ ను ఇవ్వడం జరిగింది. మా ప్రధాని గారికి కూడా ఇంతగా స్వాగతం ఉండదని అతను అంటున్నాడు. మీ జోషే వేరు. మీ మాస్ జాతర సూపర్. తెలుగుజాతికి గుర్తింపు తీసుకువచ్చిన వ్యక్తి విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు. తెలుగు వాడి పౌరుషాన్ని  ఢిల్లీకి పరిచయం చేసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. ఆనాడు మన ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేస్తే ఢిల్లీనే గడగడలాడించి తిరిగి ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన ఏ ఆశయాలతో తెలుగుదేశాన్ని స్థాపించారో అక్కడి నుంచి జన నాయకుడు, మన నాయకుడు చంద్రబాబునాయుడు గారు ముందుకు తీసుకెళ్లారు. చంద్రబాబునాయుడు గారు తెలుగువాడి సత్తాను ప్రపంచానికే పరిచయం చేశారు. 1995లో పెద్దఎత్తున సంస్కరణలు తీసుకువచ్చి ఐటీ విద్యను దగ్గర చేశారు.

### చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు ఎన్ఆర్ఐలు అండగా నిలిచారు

కంప్యూటర్ అన్నం పెడుతుందా అని ఆనాడు చాలా మంది ఎగతాళి చేశారు. ప్లైఓవర్లు కడితే అభివృద్ధి జరిగినట్లా, ఎయిర్ పోర్ట్ నిర్మాణం వల్ల ఏం జరుగుతుందని ఆనాడు ఎగతాళి చేశారు. ఇప్పుడు వారి నోటి నుంచి మాట రావడం లేదు. ఆయన వయస్సు 75 అయినా ఇప్పటికీ 25 ఏళ్ల కుర్రాడిలా పరిగెడతారు. ఆయన మంత్రివర్గంలో చాలా మంది యువకులం ఉన్నాం. ఇప్పటికీ ఆయన స్పీడ్ ను మేం అందుకోలేకపోతున్నాం. ఆయన క్వాంటం కంప్యూటింగ్ అంటే నాకే అర్థం కాలేదు. నేను చాట్ జీపీటీలో వెతికాను. అందుకే ఆయనను విజనరీ అంటాం. ఇంకొకరిని ప్రిజనరీ అంటాం. అర్థం అయిందా రాజా! అందరూ మిమ్మల్ని ఎన్ఆర్ఐ లు నాన్ రెసిడెంట్ ఇండియన్స్ అంటారు. నేను మాత్రం మిమ్మల్ని ఎంఆర్ఐ లు అంటాను. ఎంఆర్ఐ లు అంటే మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్. సముద్రాలు దాటినా సొంత ఊరు, సొంత రాష్ట్రం అంటే మీకు ప్రేమ. చంద్రబాబు గారిని వైసీపీ ప్రభుత్వం అరెస్ట్ చేసినప్పుడు మీరంతా ఎంతో బాధపడ్డారు. ఆస్ట్రేలియా లోని ప్రతి సిటీ లో మీరు నిరసన కార్యక్రమాలు చేశారు. మా కుటుంబానికి అండగా నిలబడ్డారు. ఆ రోజు హైదరాబాద్ లో 45వేల మంది వచ్చి మాకు అండగా నిలబడ్డారు. అప్పుడే ప్రజలకు సేవ చేయాలని, ప్రజల మెప్పు పొందాలని సంకల్పించాను. సొంత రాష్ట్రాన్ని కాపాడేందుకు 2024 ఎన్నికలను మీ సొంత ఎన్నికల్లా భావించారు. మీరే ఒక ఎమ్మెల్యేగా, ఎంపీగా నిలబడితే ఎంత కష్టపడతారో అదే విధంగా ఇక్కడున్న ప్రతి వ్యక్తి కష్టపడ్డారు. కూటమి గెలుపుకోసం అహర్నిశలు కష్టపడ్డారు. దాని ఫలితమే ఈ రోజు 94శాతం సీట్లు గెలిచాం. మేం గెలుస్తామని తెలుసు కానీ.. ఇలాంటి వేవ్ వస్తుందని ఊహించలేదు. దీనివెనుక ఇక్కడున్న ప్రతి వ్యక్తి కష్టం ఉంది.

### ఏపీకి గత 16 నెలల్లోనే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి

మీరు మాకు అద్భుతమైన మాండేట్ ఇచ్చారు. 50 మంది ఎమ్మెల్యేలు మొదటిసారి గెలిచారు. అందులో నేనూ ఒకడిని. 25 మంది మంత్రుల్లో 17 మంది మంత్రులు కొత్తవారు. కసితో, పట్టుదలతో పనిచేస్తున్నాం. 1995లో ఏ మ్యాజిక్ అయితే చంద్రబాబు గారు చేసి తెలుగువారిని తలెత్తుకుని తిరిగేలా చేశారో.. అదే మ్యాజిక్ చేయాలని అహర్నిశలు కష్టపడుతున్నాం. అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల బండి. రెండింటినీ కలిసి కట్టుగా ముందుకు తీసుకెళ్లాలి. గత 16 నెలలుగా మీరు చూస్తే.. ఏ రాష్ట్రానికి రాని విధంగా రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు ఒక్క ఏపీకి వచ్చాయి. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ కూటమి ప్రభుత్వ నినాదం. అనంతపూర్ ను ఒక ఆటోమోటివ్ హబ్ గా, ఉత్తర అనంతపూర్, కర్నూలును రెన్యూవబుల్ ఎనర్జీ హబ్ గా తీర్చిదిద్దుతున్నాం. లైమ్ స్టోన్ ఉన్న దగ్గర సిమెంట్ పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నాం. చిత్తూరు, కడపను ఎలక్ట్రానిక్స్ మ్యానుఫాక్చరింగ్ హబ్ గా మారుస్తాం. నెల్లూరుకు రిఫైనరీని కూడా తీసుకురాబోతున్నాం. ప్రకాశం జిల్లాను సీబీజీ హబ్ గా, కృష్ణా, గుంటూరు జిల్లాలను క్యాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీగా, ఉభయ గోదావరి జిల్లాలను ఢిఫెన్స్ హబ్ గా తీర్చిద్దేందుకు కష్టపడుతున్నాం. కర్నూలుకు డ్రోన్ సిటీని ఇప్పటికే ప్రకటించాం. పనులు కూడా మొదలుపెడుతున్నాం. ఉత్తరాంధ్రను మెడికల్ డివైజ్ మ్యానుఫాక్చరింగ్, ఫార్మా హబ్ తో పాటు స్టీల్ సిటీగా, ఇప్పుడు ఏకంగా డేటా సిటీగా తీర్చిదిద్దుతోంది మీ ప్రజా ప్రభుత్వం.

### ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నాం

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నాం. దేశంలో చాలా రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్లు ఉన్నాయి. ఒక్క ఏపీలోనే డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ ఉంది. కేంద్రంలో నరేంద్ర మోదీ గారు, రాష్ట్రంలో చంద్రబాబునాయుడు గారు.. ఇద్దరూ కలిసికట్టుగా ఆంధ్ర రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. విశాఖ ఉక్కును కాపాడుకున్నాం, రైల్వే జోన్ ను ఏర్పాటుచేసుకున్నాం, ఆగిపోయిన అమరావతి పనులు తిరిగి ప్రారంభించాం. ఐదేళ్లలో పోలవరం పనులు కూడా పూర్తిచేసి గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు తీసుకెళ్తాం.

### కేంద్ర సహకారం వల్ల గూగుల్ సిటీ రాష్ట్రానికి వచ్చింది

కేంద్ర సహకారంతో కొప్పర్తి నోడ్, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్, ఎన్టీపీసీ గ్రీన్ ప్రాజెక్ట్, నక్కపల్లి ఫార్మాసిటీ.. ఇలా అనేక కార్యక్రమాలు మనం చేయగలుగుతున్నాం. వాస్తవంగా గూగుల్ సిటీ కూడా మనకు వచ్చిందంటే దానికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వ సహకారం. గూగుల్ ను ఏపీకి రావాలని నేను కోరినప్పుడు కేంద్రంలో కొన్ని చట్టాల్లో సవరణలు చేయాలని చెప్పారు. అప్పుడు ముఖ్యమంత్రి గారు ప్రధానితో మాట్లాడారు. అప్పుడు ప్రధాని స్వయంగా ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గారితో మాట్లాడి చట్టాలను సవరించే పరిస్థితి. ఆర్సెల్లర్ మిట్టల్ ప్రాజెక్ట్ విషయంలోనూ ఇదేవిధంగా జరిగింది. ఒక్క జూమ్ కాల్ ద్వారా దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ అనకాపల్లికి వచ్చింది. మరోవైపు నాకు సోదర సమానుడైన పవనన్న. ఒక క్లారిటీతో కలిసికట్టుగా ముందుకు వెళ్దామని చెప్పారు. పొత్తు ఉన్నప్పుడు చిన్న, చిన్న సమస్యలు ఉంటాయి. వచ్చే 15 ఏళ్ల పాటు కలిసికట్టుగా ఏపీని ముందుకు తీసుకెళ్దామని పదేపదే చెబుతున్నారు. అన్ని రంగాల్లో ఆంధ్ర రాష్ట్రం నెం.1గా ఉండాలనేదే ఏకైక అజెండా. మళ్లీ తెలుగువారు గర్వంగా తలెత్తుకునే పరిస్థితి రావాలి. గత ఐదేళ్లు మనం తలదించుకుని బతికిన పరిస్థితి. పీపీఏలను రద్దు చేశారు. అనేక ప్రాజెక్టులను రద్దు చేశారు. దానివల్ల ఏపీతో పాటు దేశం కూడా తీవ్రంగా నష్టపోయింది. అలాంటి పరిస్థితి రాకుండా ఉండాలనే లక్ష్యంతో పవనన్న, చంద్రబాబు గారు కలిసికట్టుగా పరిపాలిస్తున్నారు. రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు.

### ఆంధ్ర రాష్ట్రం కోసం ఎన్ఆర్ఐలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలి

మీరు మీ కంపెనీల్లో బ్రాండ్ అంబాసిడర్స్ కావాలని ఇక్కడున్న వారిని కోరుతున్నా. ఆంధ్ర రాష్ట్రం గురించి మాట్లాడండి. మీరు మాట్లాడితే మార్కెటింగ్ ఈజీ నాకన్నా. ఏదైనా కంపెనీ దేశంలో పెట్టుబడులు పెట్టాలనుకున్నప్పుడు మాకు తెలియజేయండి. ఆ డీల్ క్లోజ్ చేసే బాధ్యత మేం తీసుకుంటాం. గడచిన ఐదేళ్లు మీరు మాతో కలిసి పోరాడారు. మనం మన రాష్ట్రాన్ని కాపాడుకున్నాం. ఇప్పుడు కలిసికట్టుగా మన రాష్ట్రాన్ని మనం పునర్ నిర్మాణం చేయాలి. ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దే లక్ష్యంలో మీరందరూ భాగస్వామ్యం కావాలి. అద్భుతమైన అవకాశాలు ఉంటాయి. ఏదీ అంత సులభం కాదు. నా జీవిత ప్రయాణం చూస్తే మీకు అర్థమై ఉంటుంది. కష్టపడదాం. ఒక ఫోకస్ తో పనిచేద్దాం. ఎదురుదెబ్బలు తగిలినా నిలబడదాం. మన రాష్ట్రాన్ని మనం నిర్మించుకుందాం.

### గూగుల్ ఎంత ముఖ్యమో ఎంఎస్ఎంఈలు కూడా అంతే ముఖ్యం

నాకు గూగుల్ ఎంత ముఖ్యమో ఎంఎస్ఎంఈలు కూడా అంతే ముఖ్యం. ఏపీఎన్ఆర్టీలో మీకు మద్దతుగా ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేస్తాం. దానిని ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డుకు లింకప్ చేస్తాం. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పిస్తే నేను మీకు అండగా నిలబడతా. ఒక్కసారి ఏపీలో పెట్టుబడులు పెడితే అది మీ ప్రాజెక్ట్ కాదు.. మన ప్రాజెక్ట్. ఆస్ట్రేలియా లో సుమారు 75 వేల మంది తెలుగు వాళ్లు ఉన్నారు. న్యూజిలాండ్ లో 25 వేల మంది తెలుగు వాళ్లు ఉన్నారు. 21 వేల మంది తెలుగు విద్యార్థులు ఆస్ట్రేలియా లో చదువుకుంటున్నారు. మీకు ఏపీ  ఎన్ఆర్ టీ ఎప్పుడూ అండగా నిలబడుతుంది. ఓంక్యాప్ ద్వారా లక్ష మందికి విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ రోజు మీ ముందు ఉన్నా నంటే కారణం ఆస్ట్రేలియా ప్రభుత్వం. ఐదేళ్ల నుంచి స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్ కు రావాలని ఆహ్వానిస్తున్నారు. ఇప్పుడు అనేక యూనివర్సిటీలను కలుస్తున్నాం. అందరం కలిసకట్టుగా పనిచేస్తే చరిత్రను తిరగరాయవచ్చని అన్నారు. అనంతరం పలువురు ప్రవాసాంధ్రులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిడ్నీలో భారత కాన్సులేట్ జనరల్ డాక్టర్ ఎస్.జానకీ రామన్, ఏపీ ఎన్ఆర్ టీఎస్ ప్రెసిడెంట్ డాక్టర్ వేమూరి రవికుమార్ తో పాటు వెంకటేష్ ఎనికేపాటి, కిషోర్ బలుసు, విజయ్ చెన్నుపాటి, నవీన్ కుమార్ నెలవల్లి, విశ్వనాథ్ దాసరి పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజానీకానికి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన

## వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి,ఎల్లో సింగం**

రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి పండుగ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు. అంధకారంపై వెలుగు విజయం సాధించిన దీపావళి పండుగ ప్రతి కుటుంబానికి ఆనందం, ఐకమత్యం, సంతోషం నింపాలని ఆకాంక్షించారు. ఈ దీపావళి ప్రతి ఇంటికి వెలుగు మాత్రమే కాదు, ఆశ, అభివృద్ధి, సంక్షేమం కూడా తీసుకురావాలి. మన రాష్ట్రం మరోసారి వెలుగులా ప్రకాశించడానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి, కూటమి ప్రభుత్వ కృషి పునాది అవుతుందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ఈ ప్రభుత్వానికి ధ్యేయమని, ప్రతి నిర్ణయం ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. రైతులు, యువత, మహిళలు, వృద్ధులు, ప్రతి వర్గం అభివృద్ధి చెందేలా సమగ్ర ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని చెప్పారు.

సీఎం చంద్రబాబు నాయుడు చూపుతున్న నాయకత్వం వల్ల రాష్ట్రం మళ్లీ అభివృద్ధి దిశగా పరుగులు తీస్తోంది. సాంకేతికత, విద్య, వ్యవసాయం, పరిశ్రమ, ప్రతి రంగంలో ఆవిష్కరణలతో ముందుకు తీసుకెళ్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు లభిస్తున్నాయని అచ్చెన్నాయుడు అన్నారు. ప్రజల విశ్వాసం కూటమి ప్రభుత్వానికి బలమని, ప్రతి ఒక్కరి ఇంట్లో దీపాలు వెలిగేలా ఆర్థికాభివృద్ధి, అవకాశాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన తెలిపారు. ఈ దీపావళి అందరి జీవితాల్లో వెలుగులా మారాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో నిండిపోవాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నానని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.


# బొప్పాయి విత్తనాలను బ్లాక్లో అరికట్టాలి - ప్రభుత్వమే సబ్సిడీతో సరఫరా చేయాలి!

## రైతు సంఘం, సీఐటీయూ డిమాండ్

**చిట్వేల్, (ఎల్లో సింగం ప్రతినిధి)**

అన్నమయ్య జిల్లాలో బొప్పాయి విత్తనాలపై బ్లాక్ మార్కెట్ పెరగడంతో రైతులు నష్టపోతున్నారని, వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు పంది కాళ్ల మణి డిమాండ్ చేశారు. వారు ఒక ప్రకటనలో పేర్కొంటూ %-% రైల్వే కోడూరు, రాజంపేట, పీలేరు, మదనపల్లి ప్రాంతాల్లో బొప్పాయి సాగు విస్తారంగా జరుగుతోందని, అక్టోబర్-నవంబర్ నెలల్లో నర్సరీల కోసం విత్తనాలు అందుబాటులో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్య దళారులు, వ్యాపారస్తులు గత ఏడాది ధరల కంటే రెట్టింపు ధరలకు బ్లాక్లో విత్తనాలు అమ్ముతున్నారని తెలిపారు. లైసెన్స్ గల ఏజెన్సీలు లేకుండా అక్రమంగా విత్తనాలు అమ్మబడుతున్నాయని, తైవాన్ "రెడ్ లేడీ" విత్తనాలు దిగుమతి సమస్యల కారణంగా దొరక్క రైతులు నకిలీ విత్తనాల బారినపడే ప్రమాదం ఉందనిరైతులు నకిలీ విత్తనాల బారినపడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గతంలో తైవాన్ రెడ్ లేడీ (786) విత్తనాల ధర కిలోకు ?4 లక్షలు ఉండగా, ఇప్పుడు ?8 లక్షలకు బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్నారని, 10 గ్రాములు ?8 వేలుగా అమ్ముతున్నారని వివరించారు. ఒక ఎకరాకు సుమారు 1,000 మొలకలు అవసరమవుతాయని తెలిపారు. గతంలో నర్సరీలో 40 రోజుల మొలక ?11 ఉండగా, ఇప్పుడు ?20కి పెంచే ఆలోచన ఉందని అన్నారు. రైతుల ప్రయోజనార్థం అగ్రికల్చర్, హార్టికల్చర్ శాఖల ద్వారా సబ్సిడీతో విత్తనాలు, మొలకలు సరఫరా చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాణ్యమైన విత్తనాల సరఫరా కోసం కంపెనీల రసీదులు లేని నర్సరీలపై చర్యలు తీసుకోవాలని, పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అవసరమైతే రైతు సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు.



# ఆర్టీసీ కాంప్లెక్స్ ఏఎన్ఎల్ కొరియర్ పార్సెల్ సర్వీస్ పాయింట్లో బాంబు పేలుడు

**-నలుగురికి తీవ్ర గాయాలు**
**-క్షతగాత్రులను స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలింపు**
**-క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర**
**-పార్సిల్ సర్వీసులో ప్రమాదకర మైన మందు గుండు సామాగ్రి బుక్ చేయడం సరికాదు ఇటువంటి దుశ్చర్యకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటాం**
**-ఆర్టీసీ కాంప్లెక్స్ లో జరిగిన మందు గుండు సామాగ్రి పేలుడు సంఘటన దురదృష్టకరం**
**-ఆవేదన వ్యక్తం చేసిన పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర**

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**

ప్రతిరోజు వివిధ ప్రాంతాల నుంచి ప్రజలకు అవసరమైన, ఉపయోగం అయినా వస్తువు లను అతివేగంగా రవాణా చేసేందుకు పార్సి ల్ సర్వీసులు పనిచేస్తున్నాయన్ని, అటువం టి పార్సల్ సర్వీసులు నిషేధిత వస్తువులను రవాణా చేసి ప్రజల ప్రాణాలకు హాని కలిగిం చే విధంగా చేయడం ఎంతవరకు సమంజ సం కాదని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆది వారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో గల పార్సెల్ సర్వీస్ కార్యాలయంలో హఠా త్తుగా ఓ పార్సెల్ పేరడంతో అక్కడ పనిచే స్తున్న కళాసి సిబ్బంది తీవ్ర గాయాలపాయ లయ్యారు. విషయం తెలుసుకున్న ఎమ్మె ల్యే హుటాహుటిన పార్వతీపురం జిల్లా ప్రాం తీయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షత్ర గాత్రులను పరామర్శించారు. క్షత్ర గాత్రు లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు ఎమ్మెల్యే సూచించారు. అక్కడి నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో జరిగిన పేలుడు సంఘటన స్థలానికి చేరుకున్నారు. సంఘటన జరిగిన విషయంపై ఆయన ఆరా తీశారు. సంఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రాణాంతకమైన పేలుడు పదార్థాలను మీరు ఎలా బుక్ చేస్తారని స్థానిక పార్సెల్ సర్వీస్ సిబ్బందిని ప్రశ్నించారు. దీనికి వారు సమాధానం సక్రంగా చెప్పకపోవడంతో వారిపై ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మండిపడ్డారు. తనిఖీ చేయకుండా ఏదైనా బుక్ చేసేస్తారా? ఈరోజు పేలుడు పదార్థాలు అయ్యాయి? రేపు మృతదేహాలు కూడా మీరు పార్సల్ చేస్తారా? అని సంబంధిత ఏఎన్ఎల్ కొరి యర్ సిబ్బందిపై మండిపడ్డారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మా ట్లాడుతూ కేవలం సర్వీసు డబ్బులకు ఆశప డి తెలిసే ప్రాణాంతకమైన పేలుడు పదార్థా లను బుక్ చేసుకున్నారని, ఈ విషయంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయించి సంబంధి త బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగు తుందని అన్నారు. ఈ ఘటన జరగడం దుర దృష్టకరమని అందరూ పండగ వాతావర ణం లో ఉన్న సమయంలో ఇటువంటి ఘటన బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి చర్యలు పాల్పడిన వారిని





క్షమించేది లేదని అన్నారు. ఈ దీపావళిని అందరూ సరదాగా జరుపుకోవా లని, ప్రమాదకరమైన క్రాకర్స్ కాల్చే సమ యంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. గాయపడిన వారిని అన్ని విధాలా ఆదుకోవ డం జరుగుతుందని, ఇటువంటి సంఘటన లు మరల పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు....

# ఈ దీపావళి పండుగ మీ జీవితాల్లో వెలుగులు నింపాలి

## ఎమ్మెల్యే దగ్గుపాటి



**-ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటిస్తూ పండుగను జరుపుకోండి**

**-నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే దగ్గుపాటి దీపావళి శుభాకాంక్షలు**

**-టపాసులు కాల్చేటప్పుడు పిల్లల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచన**

అనంతపురం ఎల్లో సింగం

ఈ దీపావళి పండుగ ప్రతి ఒక్కరూ జీవితాల్లో వెలుగులు నింపాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ఆకాంక్షించారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ ప్రజలకు ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, సురక్షితం గా దీపావళి పండుగను జరుపుకోవా లన్నారు. మీ జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని, వెలుగు పండుగ అందరికీ సుఖశాంతులను తీసుకు రావాలని కోరుకున్నారు. నరకాసుర వధ తర్వాత ఇంటింటా దీపాలు వెలిగించుకుని సంతోషంగా జరుపుకునే వెలుగుల పండుగ ఇది అన్నారు. ఆ లక్ష్మీదేవి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఒక దీపాన్ని వెలిగించడం ద్వారా మన చుట్టూ ఉన్న చీకట్లను పారద్రోలి నట్లుగా..గత ఐదేళ్లలో ఏర్పడిన చీకట్లు.. కూటమి ప్రభుత్వం రాక తో పోయాయ న్నారు. వాతావరణ కాలుష్యం, శబ్ద కాలుష్యం తక్కువగా ఉత్పత్తి చేసే టపాసులు మాత్రమే కాల్చి, నూనే దీపాలు వెలిగించి పండుగను సాంప్రదాయ బద్ధంగా జరుపుకోవాలన్నారు. అగ్నిమాపక శాఖ సూచించిన నిబంధ నలను పాటించి, జాగ్రత్తలు తీసుకుంటూ దీపావళి పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సురక్షితంగా జరుపుకోవా లని ప్రజలకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి



# సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పై విస్తృత అవగాహన

**- విలువ ఆధారిత ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు**

**- కలెక్టర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జేసి వై. మేఘా స్వరూప్**

**- ముగింపు కార్యక్రమంలో దీపావళి టపాసులు వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి**

రాజమహేంద్రవరం, ఎల్లో సింగం

సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ద్వారా ప్రజలకు లభించే ఆర్థిక ప్రయోజనాలు ప్రతి కుటుంబానికీ ఉపయుక్తం అవుతాయనీ, ఇది నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పేర్కొన్నారు. వినియోగదారుల అవగాహనతో సరైన బిల్లులు తీసుకోవడం, పన్ను చెల్లింపులో పారదర్శకతతో దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. వ్యాపారులు, వినియోగ దారులు ఇద్దరూ సమానంగా లాభపడే విధంగా ఈ కార్యక్రమం రూపుదిద్దు కున్నదని, ప్రజల్లోకి సమర్ధవంతంగా తీసుకెళ్తున్నామని జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ పేర్కొన్నారు.ఆదివారం రాజమహేంద్రవరం నగరంలోని పందిరి ఫంక్షన్ హాల్లో జరిగిన రాజమహేంద్రవరం షాపింగ్ ఉత్సవ్లో భాగంగా "సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, రాజమహేంద్రవరం రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా జీఎస్టీ నోడల్ అధికారి వై. మేఘా స్వరూప్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముఖ్య అతిథులు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రదర్శన కం అమ్మకాల స్టాల్స్ను సందర్శించారు.జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, గత నెల రోజులుగా "సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్" పై అవగాహన కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించామని తెలిపారు. ఇలాంటి పథకాల ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం ప్రజా సంక్షేమ కార్యక్రమాలకే వెళ్తుందని పేర్కొన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 సంస్కరణలు ప్రజలకు ఆర్థిక ప్రయోజనాలు అందించడానికి దోహదపడుతున్నాయని తెలిపారు. వాహనాలు, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు, మందులు, మిల్క్ ప్రొడక్ట్స్ తదితర విభాగాల్లో పన్నుల్లో తగ్గింపుతో ప్రజలకు లబ్ధి కలుగుతోందని వివరించారు. జిల్లాలో తయారవుతున్న స్థానిక ఉత్పత్తులకు విలువ ఆధారిత సేవలు (%ఝశ్రీబవ ాూఽఽవవఽ ూవతీజఱఎవం%) జోడించి వాటిని బ్రాండ్ రూపంలో మార్కెటింగ్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జ్యూట్ బ్యాగ్స్, చేనేత వస్త్రాలు, వంట ఉత్పత్తులు వంటి వాటిని ప్రదర్శనలో ఉంచి విక్రయించే సదుపాయాలు కల్పించామని చెప్పారు. కడియం ప్రాంతంలో పూల వ్యర్థాలతో అగరబత్తులు తయారు చేస్తున్న మహిళా సంఘాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని, వాటిని దేవాలయాల ద్వారా మార్కెటింగ్ చేయడానికి అవకాశం కల్పించామని వివరించారు.ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామిక వేత్త తయారవ్వాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, జీఎస్టీ 2.0 సంస్కరణలు వలన పన్నుల పారదర్శకతతో పాటు ప్రజలకు లబ్ధి చేకూరుతోందన్నారు. బిల్లులు తీసుకోవడం ద్వారా పన్నుల్లో పడే భాగస్వామ్యం ప్రజలకు స్పష్టంగా తెలుస్తుందని, ప్రతి వినియోగదారుడు బాధ్యతతో



వ్యవహరించాలని సూచించారు. జనరిక్ మందుల వినియోగంపై అవగాహన పెంపు, దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించడం, మేక్ ఇన్ ఇండియా - మేకింగ్ ఆంధ్రప్రదేశ్ దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు జీఎస్టీ నోడల్ అధికారి వై. మేఘా స్వరూప్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు "సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్" పై గత నెల రోజులుగా విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు జీఎస్టీ సంస్కరణలపై అవగాహన కల్పించామని పేర్కొన్నారు. టీవీలు, ఏసీలు, మిక్సీలు, వాషింగ్ మిషన్ల వంటి ఉత్పత్తులపై జీఎస్టీ తగ్గింపుతో ?5,000 నుంచి ?15,000 వరకు లబ్ధి చేకూరుతోందని వివరించారు. జీఎస్టీ అంశాలపై టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించామని తెలిపారు.వాణిజ్య పన్నుల జాయింట్ కమిషనర్ బి. సుధాకర్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా 4,300 అవగాహన కార్యక్రమాలు చేపట్టి, జీఎస్టీ చాంపియన్లు ప్రతి ఇంటికి వెళ్లి ధరల్లో వ్యత్యాసాలపై వివరాలు అందించారని తెలిపారు. ఉత్పత్తులకు తగిన ప్రోత్సాహం, వినియోగదారుల్లో అవగాహన పెంపుతో ఆర్థిక లావాదేవీల పారదర్శకత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ (%బా%) ఎం. సుధాకర్‌రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. భాస్కర్ రెడ్డి, వాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంట్ కమిషనర్ టీవీ. నాగేశ్వరరావు, జీఎస్టీ అధికారి హుస్సేన్ షరీఫ్, డిప్యూటీ ఏసీ కె. సురేష్ కుమార్, సిపిఓ జెడి, జిల్లా జీఎస్టీ కమాండ్ కంట్రోల్ రూమ్ నోడల్ ఆఫీసర్ వై. అప్పలకొండ, అడిషనల్ ఎస్పీ ఏ.వి. సుబ్బరాజు, పిడి డి ఆర్డిఏ ఎన్.వి.వి.ఎస్. మూర్తి, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల నాగేశ్వరరావు, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు యేసు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ మద్దా మణి, తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన!!!

## టీడీపి నాయకురాలు గులివిందల లీలావతి



విజయవాడ ఎల్లో సింగం

సెంట్రల్ నియోజకవర్గ ప్రజానీకానికి లీలావతి గారు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ఒక ప్రకటనలో చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా చీకటిని పారదోలే వెలుగుల పండగ గా దీపావళి అభివర్ణించారు, దీపావళి కి సాంస్కృతిలో విశేషమైన ప్రశస్యం పేర్కొన్నారు, దీపావళి పండుగ సెంట్రల్ నియోజకవర్గ ప్రజలందరి జీవితాల్లో కోటి కాంతులు నింపాలని లీలావతి ఆకాంక్షించారు, దుష్ట శక్తులపై దైవ శక్తి సాధించిన విజయానికి ప్రతికగా జరుపుకునే దీపావళి ప్రతి ఇంటా సంతోషాన్ని నింపాలని కోరారు, దీపావళి పర్వదినాన్ని పురస్కారించుకోని బాణాసంచి కాల్చే ప్రతి ఇంటా సంతోషాన్ని నింపాలని కోరారు, దీపావళి పర్వదినాన్ని పురస్కారించుకోని బాణాసంచి కాల్చే సందర్భముగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమెకు సూచించారు, నియోజవర్గం ప్రజలందరికీ సకలశుభాలు సౌభాగ్యాలు కలగాలని ప్రతి ఇంటి ఆనంద దీపాలు వెలగాలని లీలావతి ఆకాంక్షించారు, అజ్ఞానంధకారాన్ని తొలగించి జ్ఞాన దీపాలు వెలిగించే దీపావళి.. అని సర్వేశ్వరుడి కృప కటాక్షాలతో పరిశ్రమలు పాడిపంటలతో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ%శీ% సుభిక్షంగా ఉండాలని మనసారా కోరుకుంటూ శ్రీమతి గులివిందల లీలావతి సెంట్రల్ నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అసత్య ప్రచారాలు చేస్తున్న వారిని కాలర్ పట్టుకుని నిలదీయండి

## కార్యకర్తలకు, నాయకులకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన

**-అనంతపురంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**-16 విడుతల్లో 595 మందికి రూ.5.50 కోట్లు అందజేశామన్న సునీత**

**-చేతనైతే నిరూపించు ప్రకాష్ రెడ్డి.. లేకపోతే మూల్యం చెల్లించుకుంటావ్**

వైసీపీ నాయకులు ఇష్టమొచ్చినట్టు అసత్య ప్రచారాలు చేస్తున్నారని.. ఇలాంటి వారిని కాలర్ పట్టుకుని నిలదీయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత టీడీపీ నాయకులకు సూచించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గంలో మొత్తం 64 మంది లబ్దిదారులకు గాను 31 లక్షల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఇప్పటి వరకు రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల నుంచి సుమారు 870 మంది లబ్ధిదారులు సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారని.. వీరిలో 595మందికి 16 విడతల్లో రూ. 5.50 కోట్లు మంజూరైందన్నారు. ఇందులో రాప్తాడు నియోజవర్గంలో 429 మందికి 4.20కోట్ల రూపాయలు, ధర్మవరం నియోజకవర్గంలో 166 మందికి 1.30కోట్లు పంపిణీ చేశామన్నారు. ఎల్ఓసీ ద్వారా 8మందికి 31లక్షలు రూపాయలు మంజూరు చేసినట్టు చెప్పారు. చంద్రన్న ప్రమాద బీమా ద్వారా 11మందికి 52లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో నియోజకవర్గానికి కనీసం కోటి రూపాయలు కూడా సీఎంఆర్ఎఫ్ ఇవ్వలేదన్నారు. ఇది స్వయంగా వారి పార్టీ నాయకులే చెబుతున్నారన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ఆరోగ్యం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు డబ్బు గురించి చూడటం లేదన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ సాయం అందేలా చూస్తున్నారన్నారు. మరోవైపు సభ్యత్వ నమోదు చేసుకున్న టీడీపీ కార్యకర్తల కుటుంబాల వారికి అనుకోని ప్రమాదం ఏదైనా జరిగిదే 5లక్షల రూపాయల సాయం అందుతోందన్నారు. నియోజకవర్గంలో గత 16నెలలుగా ఇలాంటి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే.. మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డితో పాటు వైసీపీ నాయకులు ఇష్టమొచ్చినట్టు విమర్శలు చేస్తున్నారన్నారు. మహిళ అని కూడా చూడకుండా మాట్లాడుతుంటే.. మనం



మౌనంగా ఉండటం సరికాదన్నారు. వైసీపీ నాయకులు చెప్పే ప్రతిమాటకు ధీటైన సమాధానం ఇవ్వాలన్నారు. 900ఎకరాలు కబ్జా అంటూ ప్రకాష్ రెడ్డి ఆరోపణలు చేస్తున్నారని.. దీనికి ఒక్క ఆధారమైన చూపించగలరా అని సవాల్ విసిరారు. ఇలాంటి అనేక అసత్యాలు తనతో పాటు శ్రీరామ్ పై ప్రచారం చేస్తున్నారన్నారు. దీనిపై ప్రతి టీడీపీ నాయకుడు, కార్యకర్త స్పందించాలన్నారు. పరిటాల కుటుంబం ఒకరికి ఇచ్చేదే కానీ.. తీసుకునేది కాదన్న వాస్తవాన్ని చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. నోరు ఉంది కదా.. ఏది మాట్లాడినా చెల్లుతుందనుకుంటే.. దానికి తగిన మూల్యం కూడా చెల్లించుకోక తప్పదని ఎమ్మెల్యే సునీత వార్నింగ్ ఇచ్చారు. 900ఎకరాలు కాదు.. కనీసం 9అడుగులు తాము ఆక్రమించినట్టు చూపించు అని సవాల్ విసిరారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని నీలాగా నీ సోదరుల్లాగా అక్రమంగా, దౌర్జన్యంగా సంపాదించుకునే తీరు మాదికాదన్నారు. ఐదేళ్ల పాటు దోపిడీ చేసిన డబ్బుతో హైదరాబాద్, బెంగళూరులో ఆస్తులు పోగేసి.. మళ్లీ ఇక్కడికొచ్చి ఇళ్లు లేదంటూ పేద అరుపులు అరుస్తున్నారని విమర్శలు చేశారు. అంతా నీలాగా అక్రమంగా సంపాదిస్తారనుకోవద్దంటూ ప్రకాష్ రెడ్డికి హితవు పలికారు....

## నియోజకవర్గం ప్రజానీకానికి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కెరటాం సర్పంచ్ నంబూరి రాజేష్ (బుజ్జి రాజు)

గజపనగరం ఎల్లో సింగం

గజపతినగరం నియోజకవర్గం మరియు కెరటాలగ్రామ ప్రజలందరికీ దీపావళి పండుగ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు సర్పంచ్ నంబూరి రాజేష్ (బుజ్జి). అంధకారంపై వెలుగు విజయం సాధించిన దీపావళి పండుగ ప్రతి కుటుంబానికి ఆనందం, ఐకమత్యం, సంతోషం నింపాలని ఆకాంక్షించారు.ఈ దీపావళి ప్రతి ఇంటికి వెలుగు మాత్రమే కాదు, ఆశ, అభివృద్ధి, సంక్షేమం కూడా తీసుకురావాలి. మన రాష్ట్రం మరోసారి వెలుగులా ప్రకాశించడానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, కూటమి ప్రభుత్వ కృషి పునాది అవుతుందని ఆయనఅన్నారు. ప్రజల సంక్షేమమే ఈ ప్రభుత్వానికి ధ్యేయమని, ప్రతి నిర్ణయం ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తీసుకుంటున్నారని ఆయన తెలిపారు. , యువత, మహిళలు, వృద్ధులు, ప్రతి వర్గం అభివృద్ధి చెందేలా సమగ్ర ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారని అన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు, విజయనగరం జిల్లా అభివృద్ధి మన రాష్ట్ర %ఎంఎవ% మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రావు చూపుతున్న నాయకత్వం వల్ల రాష్ట్రం తో పాటు విజయనగరం జిల్లా మళ్లీ అభివృద్ధి దిశగా పరుగులు తీస్తోంది. సాంకేతికత, విద్య,విద్య, వ్యవసాయం, పరిశ్రమ, ప్రతి రంగంలో ఆవిష్కరణలతో ముందుకు తీసుకెళ్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల అందరూ అభినందిస్తున్నారు అన్నారు...ఈ దీపావళి అందరి జీవితాల్లో వెలుగులా మారాలని, ప్రతి




కుటుంబం సుఖసంతోషాలతో నిండిపోవాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నానని అన్నారు.

## చిట్వేల్ మండలానికి దీపావళి శుభాకాంక్షలు

చిట్వేల్ (ఎల్లో సింగం ప్రతినిధి)



చిట్వేల్ మండలం లో ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు , కస్తూరి సురేష్ చౌదరి తెలియజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, "దీపావళి కేవలం దీపాల పండుగ మాత్రమే కాదు, అది చీకటిపై వెలుగు, దుఃఖంపై ఆనందం, అసత్యంపై సత్యం గెలిచిన ఈరోజు ఈ పండుగలో ప్రతి కుటుంబంలో ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం, మరియు శాంతి నిండాలి" అని పేర్కొన్నారు.అతను ప్రజలను సురక్షితంగా మరియు పర్యావరణ హితంగా పండుగను జరుపుకోవడానికి కూడా ప్రోత్సహించారు. చిన్న దీపాల వెలుగు మరియు మంచి సంకల్పాలు మన సమాజంలో ప్రేమ, ఐక్యత, మరియు సత్సంబంధాలను పెంపొందించడంలో కీలకంగా ఉంటాయని అన్నారు.కస్తూరి సురేష్ చౌదరి చివరగా, "మన చిట్వేల్ మండలం అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని, ప్రతి ఇంటిలో సంతోషం వెలిగాలని, ప్రతి మనసులో వెలుగు నిలవాలని కోరుకుంటున్నాను" అని శుభాకాంక్షలతో తెలిపారు.

## జిందాల్ బాధితులపై నిర్లక్ష్యం తగదు

### ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా జగన్ డిమాండ్

శృంగవరపుకోట, వేపాడఎల్లో సింగం

వేపాడలో మండల గిరిజన నాయకులతో ఏపీ రైతు సంఘం జిల్లా జగన్ ఆందోళన నిర్వహించి అనంతరం వేపాడ మండల కేంద్రంలో మాట్లాడుతూ జగన్ మాట్లాడారు శృంగవరపుకోట మండలం బొడ్డవర ప్రాంతంలో అల్యూమినియం ఫ్యాక్టరీ వస్తే మా బ్రతుకులు బాగుపడతాయని బొడ్డవర చుట్టూ ఉన్న ఐదు పంచాయతీలకు చెందిన దళిత గిరిజనులకు ప్రభుత్వం ఇచ్చిన కొద్దో గొప్పో భూములను కూడా జిందాల్ యాజమాన్యం మోసం చేసిందన్నారు కంపెనీ కట్టి భూమి కోల్పోయిన అందరికీ ఉద్యోగాలు ఇస్తామని ఇతర అన్ని సౌకర్యాలు కల్పిస్తూనే భూమి విలువకు సరి సమానమైన షేర్లు రూపంలో కంపెనీలో వాటా ఉంటుందని, ఉపాధి ఉంటుందని తీర్మానాలలో పెట్టి మరి నమ్మబలికితే దళిత గిరిజనులు పూర్తిగా భూములు ఇచ్చారని అన్నారు పది రూపాయలు విలువ గల షేరు మూడు సంవత్సరాల్లో ?100 అవుతుందని రాతపూర్వకంగా ఇచ్చారన్నారునేటికీ 18 సంవత్సరాలైనా కంపెనీ కట్టలేదు సరి కదా మోసపూరితంగా జీవో నెంబర్ 14 ద్వారా జిందాల్ అల్యూమినియం కంపెనీ కోసం సేకరించిన భూమిని పారిశ్రామిక రియల్ ఎస్టేట్ టు కోసం షేర్లు వేసి అమ్మేందుకు



సిద్ధపడుతుందన్నారు ఈ నేపథ్యంలో 120 రోజులుగా మోసపోయిన మమ్మల్ని ప్రభుత్వం ఆదుకోవాలని మోసం చేసిన జిందాల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతున్న అధికారులు గాని ప్రభుత్వాలు గానే పట్టించుకోకపోవడం దిక్కు మాలిన చర్య అన్నారు ఇన్ని రోజులుగా ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాలు నిరుపే అసలైన దళిత గిరిజనుల పక్షానకాకుండా జిందాలు పక్కన నిలవడం పేదలంటే ఎంత ద్వేషమో అర్థమవుతుందన్నారు తక్షణమే సమస్త పరిష్కారం చేయకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని జగన్ హెచ్చరించారు





విజయనగరం: ఎల్లో సింగం న్యూస్ :

అంబేద్కర్ కాలనీ 41 డివిజన్ లో గల **FC DENµS HAMZA SPORTS TURFýË FC DENµS** వారి ఆధ్వర్యంలో నిర్వహించిన "బాక్స్ క్రికెట్ టోర్నమెంట్"లో విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతులు అందజేసే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విజయనగరం శాసన సభ్యురాలు పూసపాటి అదితి విజయ లక్ష్మి గజపతి రాజు పాల్గొనడం జరిగింది.

# జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్



**తిరుపతి,ఎల్లో సింగం**
దీపావళి పండుగ సందర్భంగా తిరుపతి జిల్లాలోని ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. అంధకారంపై వెలుగు విజయం సాధించిన దీపావళి పండుగ ప్రతి కుటుంబానికి ఆనందం, ఐకమత్యం, సంతోషం నింపాలని ఆయన ఆకాంక్షించారు. మనిషి తనలోని మూర?త్వాన్ని, అజ్ఞానాన్ని తొలగించుకుని జ్ఞాన దీపాలను వెలిగించుకోవాలనే తాత్వికతను దీపావళిపండుగ మనకు అందిస్తుందని ఆయన తన సందేశం లో పేర్కొన్నారు. ఈ దీపావళి ప్రతి ఇంటికి వెలుగు మాత్రమే కాదు, ఆశ, అభివృద్ధి, సంక్షేమం కూడా తీసుకురావాలని, రైతులు, యువత, మహిళలు, వృద్ధులు, ప్రతి వర్గం అభివృద్ధి చెందేలా సమగ్ర ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి ఇంట్లో దీపాలు వెలిగేలా ఆర్థికాభివృద్ధి, అవకాశాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.ఈ దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన ఆనందాలను, సంతోషాలను, కొత్త కాంతులను తీసుకురావాలని, అలాగే దీపావళి పండుగను సురక్షితంగా జరుపుకోవాలని తెలిపారు. చిన్న పిల్లలతో టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్త వహిస్తూ, తల్లిదండ్రులు లేదా పెద్ద వారి పర్యవేక్షణలో వారు ఉండేలా చూడాలని తెలిపారు. అధిక శబ్దం కలిగిన బాణసంచాను కాల్చే సమయంలో తోటి వారికి ఇబ్బంది కలగకుండా బంధుమిత్రులు, కుటుంబ సభ్యులందరూ కలిసి ఆనందంగా జరుపుకోవాలన్నారు. ఈ దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన ఆనందాలను, సంతోషాలను, కొత్త కాంతులను తీసుకురావాలని, అలాగే దీపావళి పండుగను సురక్షితంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలకు సూచించారు.

# మత్తు పదార్థాల వాడకం తో జీవితాలు చిత్తు

## సీనియర్ సైకాలజిస్ట్ డా. ఎన్.వి.ఎస్.ఎస్. సూర్యనారాయణ

**విజయనగరం,ఎల్లో సింగం**
'మత్తు పదార్థాల వ్యసనం, నివారణ మరియు పునరావాసం" అనే అంశంపై మహారాజా ఫార్మసీ కళాశాల విద్యార్థులు తమ నెలరోజుల ఇంటర్న్‌షిప్‌లో భాగంగా నిర్వహించిన శిక్షణా కార్యక్రమం ఈ రోజు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భవనంలోని సెమినార్ హాల్లో జరిగింది.
ఈ కార్యక్రమంలో ప్రముఖ మనోవైజ్ఞానికుడు మరియు కౌన్సిలింగ్ నిపుణుడు డా. ఎన్.వి.ఎస్.ఎస్. సూర్యనారాయణ ప్రధాన వక్తగా పాల్గొని మత్తు పదార్థాల దుష్ప్రభావాలను వివరించి యువతలో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని తెలిపారు. మత్తు పదార్థాల రకాలు, వాటివల్ల కలిగే మానసిక, శారీరక మరియు సామాజిక హానులు, అలాగే వ్యసనం ఏర్పడే దశలు, లక్షణాలు మరియు నివారణ చర్యలు గురించి విపులంగా వివరించారు.తదనంతరం మాట్లాడుతూ, కుటుంబ మద్దతు, భావోద్వేగ నియంత్రణ, సానుకూల ఆలోచన వంటి అంశాలు వ్యసన నివారణలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన స్పష్టం చేశారు. మత్తు పదార్థాలకు బానిసైన వారికి మనోపరమైన



కౌన్సిలింగ్, ప్రవర్తన మార్పు, ప్రేరణాత్మక చికిత్సలు, సమాజ ఆధారిత పునరావాస పద్ధతులు ఎంతో మేలు చేస్తాయని పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ రూపంలో చర్చాత్మకంగా వివరించారు.

# ఆర్.కె.అకాడమీ విద్యార్థులకి బంగారు భవిష్యత్తు. భీశెట్టి

## ఉచిత మెగా గ్రాండ్ టెస్ట్ విజయవంతం

**విజయనగరం,ఎల్లో సింగం**
గడచిన ఆరు సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగాల్లో,బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగాల్లో సులువుగా ఉద్యోగం సంపాదించడానికి కావలసిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తో విద్యార్థుల కి పూర్తి శిక్షణ ఇచ్చి బంగారు భవిష్యత్తు ని అందిస్తున్న విజయనగరం ఆర్.కె.అకాడమీ అధినేతలు శ్రీను,శంకర్,వారి ఉపాధ్యాయులు బృందానికి ప్రత్యేక అభినందనలని జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు ఆదివారం ఆర్.కె.అకాడమీ వారు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఉచిత మెగా గ్రాండ్ టెస్ట్ ని ఆయన ప్రారంభించిన అనంతరం పోస్టర్ విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ సామాన్యులకు కూడా అందుబాటులో ఉండే ఫిజులతో అకాడమీని నిర్వహించడం గొప్ప విషయమని,ఆదివారం జరిగిన గ్రాండ్ టెస్ట్ లో విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు ప్రథమ,ద్వితీయ,



తృతీయ,బహుమతులను కూడా ఏర్పాటు చేశారని అన్నారు ఈ సందర్భంగా అకాడమీ లో చదివి ఒకే సారి బ్యాంకింగ్ రంగంలో నాలుగు ఉద్యోగాలు సాధించిన విద్యార్థిని శ్రీమతి లక్ష్మీ ప్రియ ని భీశెట్టి ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఆర్.కె.అకాడమీ డైరెక్టర్లు శంకర్,శ్రీను,అడ్మినిస్ట్రేషన్ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు బృందం సీతారామరాజు,లక్ష్మణ్,వై.ఎస్.ఆర్. తదితరులు పాల్గొన్నారు.

# రైల్వేకోడూరులో "నిఖా" మహోత్సవంలో పాల్గొని

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బత్యాల

**చిట్వేల్, అక్టోబర్ 19: (ఎల్లో సింగం ప్రతినిధి)**
రైల్వేకోడూరు పట్టణంలోని మద్రాస్ రోడ్డులో ఉన్న తేజ కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన నిఖా మహోత్సవంలో మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరవనీయులు బత్యాల చంగల్ రాయుడు పాల్గొన్నారు.శెట్టిగుంట పంచాయతీ, పెద్దపాడు తురకపల్లి గ్రామానికి చెందిన షేక్ ఖాసీం కుమార్తె నిఖా మహోత్సవంలో పాల్గొన్న ఆయన, నూతన వధూవరులు "నూర్ ఇ చష్మి %-% నాసర్ బాషా" దంపతులను శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా బత్యాల చంగల్ రాయుడు పాటు



కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# పీపీపీ పద్ధతిలో వైద్యకళాశాలలతో ముప్పు

**-ఏఐబీఎస్పీ జాతీయ సమన్వయకర్త**
**జె.పూర్ణచంద్రరావు మండిపాటు**
**-ప్రభుత్వ వైద్యకళాశాలల పీపీపీ పద్ధతిపై**
**రాష్ట్రస్థాయి పోరాట సదస్సు**




**విజయవాడ, ఎల్లో సింగం**
వైద్యకళాశాలలు ఎప్పుడూ ప్రభుత్వరంగంలో ఉంటేనే విద్యార్థులకు మంచి నాణ్యమైన వైద్యవిద్య అందుతుందని, వాటిని పీపీపీ పద్ధతిలో నిర్మించాలని అనుకోవడం సరికాదని అఖిలభారత బహుజన సమాజ్ పార్టీ (ఏఐబీఎస్పీ) జాతీయ సమన్వయకర్త జె.పూర్ణచంద్రరావు మండిపడ్డారు. విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య భవన్‌లో ఆదివారం జరిగిన ప్రభుత్వ వైద్యకళాశాలల పీపీపీ పద్ధతి వ్యతిరేక పోరాట రాష్ట్రస్థాయి సదస్సులో ఆయన మాట్లాడారు. "రాజకీయ నాయకులు మన సమస్యలు పరిష్కరించడానికి ఏమీ చేయడంలేదు. పోలవరం కడుతూనే ఉంటారు, అమరావతి కడుతూనే ఉంటారు. మూడు రాజధానులు కడుతూనే ఉంటారు. పది వైద్యకళాశాలలు కట్టడానికి ఈ ప్రభుత్వం దగ్గర డబ్బులేవా? అసెంబ్లీకి 1800 కోట్లు, హైకోర్టుకు 4,500 కోట్లు.. ఇవన్నీ ఎందుకు? అసెంబ్లీ ఇప్పటికే నడుస్తోంది కదా? జగన్ హయాంలో గానీ, మీ హయాంలో గానీ అసెంబ్లీలో ఏం గొప్పగా చర్చిస్తున్నారు? ప్రజలకు ఏం సమస్యలు పరిష్కరిస్తున్నారు? అదో కాలక్షేపంలాగే చూస్తున్నారు. కానీ పీవీ రమేష్ గానీ, నేను గానీ ఉద్యోగాలు చేసినప్పుడు ప్రజలకు వీలైనంత మంచి ఎలా చేయాలా అని ఆలోచించి, దానికోసమే పనిచేసేవాళ్లం. అందువల్ల మాకు నిద్రపట్టేది కాదు. కానీ రాజకీయ నాయకుల పరిస్థితి అది కాదు. ప్రజలను ఎలా మభ్యపెట్టాలి, ఎలా డబ్బు పోగేసుకోవాలని రాజకీయ వ్యాపారంలో వాళ్లు నిష్ణాతులైపోయారు. తెలంగాణలో చూసుకుంటే అక్కడ 11 వైద్య కళాశాలలు మంజూరయ్యాయి. ఇక్కడ 17 వచ్చాయి. కానీ కేసీఆర్ వెంటనే 11 కళాశాలల అద్దె భవనాల్లో మొదలుపెట్టారు. ఇప్పుడు పక్క భవనాలు కడుతున్నారు. దాంతో ఒక్కో కాలేజికి 150 సీట్లు చొప్పున వచ్చేశాయి. మరి ఏపీలో ఏం జరిగింది? 17 కాలేజీలకు మూడు దశలు చేశారు. రుషికొండ ప్యాలెస్‌ను మాత్రం ఎంచక్కా వెంటనే కట్టేసుకున్నారు. జగన్మోహన్ రెడ్డి 17 కాలేజీలు ఒక్కసారే కట్టలేకా పోయారు. ఇలా నాయకులందరూ తమ స్వార్థ ప్రయోజనాలు చూసుకుంటున్నారు తప్ప.. వైద్యవిద్యను ప్రోత్సహించాలన్న ఆలోచన ఉండట్లేదు. ఇప్పుడు ప్రభుత్వం పీపీపీ పద్ధతిలో వైద్య కళాశాలలను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టాలని చూస్తోంది. దీనివల్ల రాబోయే తరాలకు నాణ్యమైన వైద్యవిద్య అందకుండా పోతోంది. 20 వేల ప్రభుత్వ ఉద్యోగాలను ప్రైవేట్ పరం చేయడం ద్వారా బీసీ ఎస్సీ ఎస్టీ యువకులకు %జూబో% యువతకు రిజర్వేషన్ల ద్వారా వచ్చే 12 వేల ఉద్యోగాలు మాయం. మెరిట్ ద్వారా భర్తీ అయ్యే 8 వేల ఉద్యోగాలు మాయం.అందువల్ల మాకు నిద్రపట్టేది కాదు. కానీ రాజకీయ నాయకుల పరిస్థితి అది కాదు. ప్రజలను ఎలా మభ్యపెట్టాలి, ఎలా డబ్బు పోగేసుకోవాలని రాజకీయ వ్యాపారంలో వాళ్లు నిష్ణాతులైపోయారు. తెలంగాణలో చూసుకుంటే అక్కడ 11 వైద్య కళాశాలలు మంజూరయ్యాయి. ఇక్కడ 17 వచ్చాయి. కానీ కేసీఆర్ వెంటనే 11 కళాశాలల అద్దె భవనాల్లో మొదలుపెట్టారు. ఇప్పుడు పక్క భవనాలు కడుతున్నారు. దాంతో ఒక్కో కాలేజికి 150 సీట్లు చొప్పున వచ్చేశాయి. మరి ఏపీలో ఏం జరిగింది? 17 కాలేజీలకు మూడు దశలు చేశారు. రుషికొండ ప్యాలెస్‌ను మాత్రం ఎంచక్కా వెంటనే కట్టేసుకున్నారు. జగన్మోహన్ రెడ్డి 17 కాలేజీలు ఒక్కసారే కట్టలేకా పోయారు. ఇలా నాయకులందరూ తమ స్వార్థ ప్రయోజనాలు చూసుకుంటున్నారు తప్ప.. వైద్యవిద్యను ప్రోత్సహించాలన్న ఆలోచన ఉండట్లేదు. ఇప్పుడు ప్రభుత్వం పీపీపీ పద్ధతిలో వైద్య కళాశాలలను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టాలని చూస్తోంది. దీనివల్ల రాబోయే తరాలకు నాణ్యమైన వైద్యవిద్య అందకుండా పోతోంది. 20 వేల ప్రభుత్వ ఉద్యోగాలను ప్రైవేట్ పరం చేయడం ద్వారా బీసీ ఎస్సీ ఎస్టీ యువకులకు %జూబో% యువతకు రిజర్వేషన్ల ద్వారా వచ్చే 12 వేల ఉద్యోగాలు మాయం. మెరిట్ ద్వారా భర్తీ అయ్యే 8 వేల ఉద్యోగాలు మాయం. ఈ పరిస్థితిని ఎలా ఇప్పటికైనా మేధావులు, ఈ రంగాల్లో నిపుణులు ఈ విషయంలో స్పందించి, ప్రభుత్వ నిర్ణయం రాబోయే తరాలకు ఎంత ప్రమాదకరమో గళమెత్తాలి" అని చెప్పారు. ఏపీ మెడికోస్ పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ విషయంలో స్పందించి, ప్రభుత్వ నిర్ణయం రాబోయే తరాలకు ఎంత ప్రమాదకరమో గళమెత్తాలి" అని చెప్పారు. ఏపీ మెడికోస్ పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇంకా.. రాష్ట్రప్రభుత్వ పూర్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పీవీ రమేష్, జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, మాజీమంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మీడియాకమిటీ రాష్ట్ర ఛైర్మన్ ఎన్.తులసిరెడ్డి, జనవిజ్ఞానవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కె.ఎస్. లక్ష్మణరావు, మాజీ ఎంపీ డీవీజీ శంకరరావు, జైభీమ్‌రావ్ భారత్ పార్టీ వ్యవస్థాపకుడు జడ శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నమ్మించి మోసం చేసిన కలెక్టర్ - నిర్వాసితుల గర్జన!

**-ఆగని నిరసన సెగలు**

**-కలెక్టర్ ను నమ్మే భూములు ఇచ్చాం**

**-హామీలు అమలు చేయలేదు -**

**తక్షణమే రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి**

శృంగవరపుకోట, బొడ్డవారఎల్లో సింగం
జిందాల్ నిర్వాసితుల నిరసన పోరాటం 121వ రోజుకు చేరింది. బొడ్డవరలో జరిగిన ఆందోళన కార్యక్రమంలో నిర్వాసితులు కలెక్టర్ గారిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మాకు నాడు హామీలు ఇచ్చినవారే ఇప్పుడు నేడు మోసం చేస్తున్నారు అంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ సభలో కలెక్టర్ గారు ఇచ్చిన హామీల మేరకే భూములు ఇచ్చామని, కానీ ఇప్పటి వరకు పరిహారం, ఉద్యోగాలు, R&Rప్యాకేజీలు ఏవి అమలు కాలేదని అన్నారు.భూమి ఇచ్చిన రైతుకు న్యాయం చేయకుండా, కంపెనీకి అండగా నిలిచే కలెక్టర్ గారిపై తీవ్ర విమర్శ లు చేశారు.తమ భూములు నేటికీ తమకే చెందుతాయి అని నాటి రైతుకు న్యాయం చేయకుండా, కంపెనీకి అండగా నిలిచే కలెక్టర్ గారిపై తీవ్ర విమర్శ లు చేశారు.తమ భూములు నేటికీ తమకే చెందుతాయి అని నాటి నుండి తామే సాగు చేసుకుంటున్నామని తెలిపారు.చట్ట ప్రకారం తమ భూములు తమకి అధికారకంగా బదిలీ చేయాలి అని డిమాండ్ చేశారు. ప్రజల కోసం అధికారులు పని చేయాలి అని, ప్రజల సమస్యలు పక్కన పెట్టి కంపెనీ లు కొరకు పని చేయడం కోసం రాజ్యాంగం , చట్టాలు అధికారాలు ఇవ్వలేదు అంటూ మండిపడ్డారు.ఇచ్చిన ఏ హామీలు అమలు చేయలేదు కావున, తక్షణమే జిందాల్ కి జరిగిన రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు. అధికారులు ,ప్రభుత్వాలు పట్టించుకోకపోయినా, న్యాయస్థానం లో తమకి తప్పక న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం



చేశారు.తమ భూములు తమకి వచ్చే వరకూ పోరాడుతాం అని అన్నారు.తక్షణమే తమ డిమాండ్లు నెరవేర్చకపోతే, ఆందోళన మరింత ఉధృతం చేస్తాం అంటూ, వెనక్కి తగ్గేది లేదు అని అన్నారు. భూములు ఇచ్చి బతుకు కోల్పోయాం ౦ ఇప్పుడు తమ భూములు,హక్కుల కోసం ప్రాణం పెట్టి పోరాడుతాం అని హెచ్చరించారు.

---

# స్వస్థరికం భూములను కాపాడండి

### చిట్వేలి మండల తాసిల్దార్‌కు సిపిఐ డిమాండ్

చిట్వేలి, అక్టోబర్ 19 (ఎల్లో సింగం ప్రతినిధి)
చిట్వేలి మండలంలోని తిమ్మాయిపాలెం రెవెన్యూ సర్వే నంబర్ 62లో ఉన్న స్వస్థరిక భూములను కాపాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నాయకులు డిమాండ్ చేశారు. రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, చిట్వేలి మండల పార్టీ నాయకులు తిప్పన ప్రసాద్ ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు భూమిని పరిశీలించి అనంతరం ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిమ్మాయిపాలెం పంచాయతీ పరిధిలో గతంలో 1000 ఎకరాల స్వస్థరిక భూమి ఉండగా, ఇప్పటికి కేవలం 100 ఎకరాలు మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు. మిగిలిన భూమిలో 10 ఎకరాలను ఓ రాజకీయ నాయకుడు అక్రమంగా కబ్జా చేశాడని, రాత్రికి రాత్రి మిషన్ పెట్టి మామిడి మొక్కలు నాటి ఉలవ పంట వేస్తున్నారని ఆరోపించారు."మునుపటి కూటమి ప్రభుత్వం సమయంలో రెవెన్యూ అధికారులు చర్య తీసుకుని ఆ మామిడి మొక్కలను తొలగించారు. కానీ ఇప్పుడు మళ్లీ అదే నాయకుడు భూమి చుట్టూ కంచె వేసి సాగు చేస్తుండగా అధికారులు కనీ వినీ ఎరుగని ధోరణిలో ఉన్నారు" అని సిపిఐ నాయకులు విమర్శించారు.ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు కబ్జాకు గురైన భూమిని స్వాధీనం చేసుకుని, తిమ్మాయిపాలెం గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు నిరుపేద కుటుంబాలకు రెండు ఎకరాలు చొప్పున పంచాలని వారు డిమాండ్ చేశారు."లేకపోతే సిపిఐ ఎర్రజెండాలు చేతబట్టి ఉద్యమాలకు సిద్ధమవుతుంది. భూమిని కబ్జా చేసిన భూ బకాసురుడిపై కేసులు





నమోదు చేయాలి" అని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రయ తదితరులు పాల్గొన్నారు.

---

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే...

సీతంపేట అక్టోబర్ 19(ఎల్లోసింగం)
పాలకొండ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ దీపావళి శు భాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి కి ప్రజల జీవితాల్లో కోటి కాంతులు నింపాలని ఎమ్మెల్యే జయకృష్ణ ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా.. చీకటిని పారద్రోలుతూ



వెలుగులు తెచ్చే పండుగగా, దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి ప్రతీ ఇంటా ఆనందాలను, సిరులను కురిపించాలని ఎమ్మెల్యే జయకృష్ణ కోరుకున్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు కలగాలని, ప్రతి ఇంటా ఆనంద దీపాలు వెలగాలని ఎమ్మెల్యే అభిలషించారు. మనలో నీ అజ్ఞా నాందకారాన్ని తొలగించి జ్ఞాన దీపాలు వెలిగించేదే దీపావళి.. ఈ దీపావళి పర్వదినాన ఆ ధనలక్ష్మి ధాన్యలక్ష్మిల తో మన పాలకొండ నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలని మనసారా కోరుకుంటూ పాలకొండ నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి శు భాకాంక్షలు. ఈ దీపావళి పండగ పాలకొండ నియోజకవర్గ ప్రజలకు ఆయురారోగ్య ఐశ్వర్యాలను ఇవ్వాలని కోరుకుంటూ మీ నిమ్మక జయకృష్ణ

---

## లద్ద గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి కి వినతి.



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి
:పార్వతీపురం మన్యం జిల్లా, కొమరాడ మండలం, లద్ద గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి గారికి గ్రామస్థులు ఆదివారం నాడు వినతిపత్రం అందజేశారు. తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు వెళ్లాలన్నా, గర్భిణులను తీసుకెళ్లాలన్నా ఇబ్బందిగా ఉందని వాపోయారు. తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి రోడ్డు నిర్మాణం జరిగే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

---

## హరిత దీపావళిని జరుపుకుందాం..

### గాలి ,శబ్ద కాలుష్యాన్ని నివారిద్దాం

### కారుణ్య ఫౌండేషన్ పిలుపు

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-
హరిత దీపావళిని జరుపుకోవాలని తద్వా రా గాలి కాలుష్యాన్ని, శబ్దకాలుష్యాన్ని నివారించవచ్చని కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ చీకటిని తరిమి కొట్టి వెలుగును నింపి, ప్రజల జీవితాల్లో జ్ఞానా న్ని,ఆనందాన్ని సద్గుణ సంపత్తిని, సామ రస్యాన్ని, సాధికారతను నింపే దీపావళి పర్వదినాన్ని ప్రజలంతా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.పర్యావరణానికి తక్కువ హాని కలిగించే గ్రీన్ క్రాకర్స్ ఉపయో గించాలన్నారు.ప్రమిదల వెలుగులతో ఇల్లంతటిని అలంకరించుకొని దీపావళి ని



జరుపుకోవాలన్నారు.బాణ సంచావల్ల, టపాసుల వల్ల పెద్ద పెద్ద శబ్దాలు వస్తాయని దానిద్వారా వాతావరణ కాలుష్యం,ధ్వని కాలుష్యం ఏర్పడి చిన్నారులలోను, వృద్ధుల లోను ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. శ్వాస సంబంధిత వ్యాధులు, గుండె జబ్బు లుగల వారు,గర్భిణులు జాగ్రత్తగా ఉండా లని కోరారు.పిల్లలు క్రేకర్స్ కాల్చేవిషయంలో పెద్దలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆనం దదాయక దీపావళిని విషాదం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకొంటూ దీపాల పండు గను భక్తి పారవస్యం తో జరుపుకుని ప్రజ లంతా ఆనందంతో ఉండాలని ఆయన కోరా రు.

---

# ధన్వంతరి జయంతి సందర్భంగా శ్రీ ధన్వంతరి హోమం ఘనంగా నిర్వహణ

తిరుపతి, ఎల్లో సింగం
తిరుపతి నగరంలోని ఆయుర్వేద స్పెషల్‌టీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి సందర్భంగా శ్రీ ధన్వంతరి హోమం, శ్రీ సుదర్శన హోమం %ఆ% ఆత్మీకర కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హస్తకళా నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వామి యాగశాలలో పవిత్ర వాతావరణంలో అనేక విలువైన ఆయుర్వేద మూలికలతో హోమ ద్రవ్యాలను హవనకుండంలో సమర్పించి, ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సు, సుఖశాంతుల కోసం ధన్వంతరి స్వామి ఆశీర్వాదాలను కోరారు.హోమం అనంతరం డాక్టర్ హరిప్రసాద్ మాట్లాడుతూ "ఆరోగ్యమే మహాభాగ్యం. ధన్వంతరి స్వామి అనుగ్రహంతో మనసు, మానసికం, శరీర సమతుల్యత సాధ్యమవుతుంది. నిర్వాహకులు పాల్గొన్న అతిథులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పల గిరిధర్, బిడి సుధా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# మీ సమస్యను పరిష్కరిస్తా.. మీ కష్టాన్ని తీరుస్తా...

## ఎమ్మెల్యే విజయచంద్ర

- రజక సేవా సంఘం సమావేశంలో మాట్లాడిన పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర
- రజక సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయచంద్ర
- వైసీపీకి చెందిన 50 రజక కుటుంబాలు టీడీపీ లో చేరిక






బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:- రాష్ట్ర ప్రభుత్వం రజకులకు అధిక ప్రాధాన్య త ఇస్తుందని, అదే స్ఫూర్తితో రజకుల సమ స్యలను పరిష్కరిస్తానని, రజకులకు అండ గా నిలుస్తానని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. ఆదివారం కొత్త బెలగాంలో శ్రీ సాయి దుర్గ రజక సేవా సంఘం సభ్యులు నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా రజక సేవా సంఘం కమిటీ హాలు భవన నిర్మాణానికి ఎమ్మెల్యే బోనెల శంకుస్థాపన చేశారు. ఈ మేరకు వైసీపీకి చెందిన 50 రజక కుటుంబాలు ఎమ్మెల్యే విజయ్ చంద్ర సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే తెలుగు దేశం పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి రజకు లకు మహెూన్నత నేత స్వర్గీయ నందమూరి తారక రామారావు అనేక సముచిత స్థానాల ను కల్పించారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అదే స్ఫూర్తితో ముం దుకు వెళ్తూ రజకులకు చట్టసభల్లో సము చిత స్థానాన్ని కల్పించిన గొప్ప వ్యక్తి అయ్యా రని అన్నారు. మొట్టమొదటిసారిగా రజక మహిళను అసెంబ్లీకి పంపించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే దక్కిందన్నారు. మీరు కోరుకున్న విధంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అనుమతు లు తెప్పించానని, ఈ నిర్మాణానికి సంబం ధించి అయ్యే ఖర్చుల్లో భాగంగా నా వంతు ఈ నిర్మాణానికి సంబం ధించి అయ్యే ఖర్చుల్లో భాగంగా నా వంతు సహాయంగా లక్ష రూపాయలు విరాళం అం దించడం జరుగుతుందన్నారు. రజక సామా జిక వర్గమంతా తమ కమ్యూనిటీని ఎస్సీ జాబితాలో చేర్చాలని గతంలో ప్రభుత్వాన్ని కోరారని, ఈ విషయంపై నేను సాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వం రజకులకు ఎప్పుడు అండగా ఉం టుందని, గతంలో అధికారంలో ఉన్నప్పుడు ప్రతి రజకునికి వృత్తిపరమైన ఉపకరణాల ను సబ్సిడీపై అందించడం జరిగిందని, ప్రస్తు తం కూడా ఆ విధంగా అందించేందుకు కూ టమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఒక్క రజక సామాజిక వర్గంతో పాటు ప్రతి సామాజిక వర్గానికి ఒక కమిటీ హాల్ ఏర్పా టు చేసేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, అది త్వరలోనే నెర వేరుతుంద ని అన్నారు. ఇప్పుడు ఈ రజక సేవా సం ఘం భవన శంకుస్థాపనకు వచ్చానని, మ రల త్వరలోనే ఈ భవన ప్రారంభోత్సవానికి విచ్చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయ కులు, కార్యకర్తలు, స్థానిక కౌన్సిల్ సభ్యు లు, ప్రజలు,, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు...

# ఈ నవంబర్ నెలాఖరుకు సీతానగరం వంతెన ప్రారంభిస్తాం

- ఎన్డీఏ కూటమి ప్రభుత్వం లోనే పెండింగ్ ప్రాజెక్టులన్ని పూర్తవుతాయి
- ప్రజలకు అవసరమైన ప్రతి మౌలిక సదుపాయాన్ని కల్పిస్తాం
- సీతానగరం వంతెన పనులను పరిశీలిం చిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:- ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సీతానగరం కొత్త వంతెన నిర్మాణ పనులు ఎన్డీఏ కూట మి ప్రభుత్వ హయాంలో దాదాపు పూర్తి కావచ్చని, ఈ ఏడాది నవంబర్ నెలాఖరు నాటికి ప్రారంభించడం జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. ఆదివారం సీతానగరం నూతన వంతెన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన వివిధ ప్రాజెక్టుల పనులన్నీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి చేయడం జరుగుతుందని, అందులో భాగంగానే మన సీతానగరం వంతెన నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ సీతానగరం బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేసింది అప్పటి తెలుగుదేశం ప్రభుత్వమే అని, తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వ ఐదేళ్లలో ఒక్క చిన్న పని కూడా చేసిన దాఖలాలు లేవని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పనులకు శ్రీకారం చుట్టిందని అన్నారు. అయితే ఈ బ్రిడ్జి పనులు ఈ పాటికే పూర్తి కావాల్సి ఉందని, అయితే కొన్ని వర్షాభావ పరిస్థితుల వల్ల పనులు జరగడంలో చాప్యం జరిగిందని, నవంబర్ నెలాఖరుకు ఈ వంతెన పూర్తి కావస్తుందని, ఆ దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నా రు. అలాగే పెదాంకలం నుంచి బూర్జకు బ్రిడ్జి నిర్మాణానికి ప్రపోజల్ పెట్టామని, దీనికి ఆరు కోట్ల రూపాయలతో నిర్మించేందుకు అనుమతులు వచ్చాయని, ఈ పనులు కూడా త్వరలోనే ప్రారంభించడం జరుగు తుందని అన్నారు. అలాగే నియోజవర్గంలో ఏ గ్రామానికి అయితే రోడ్డు, కాలువ లేదో అటువంటి గ్రామాలను గుర్తించి పూర్తిస్థా యిలో రోడ్లు, కాలువలు, చిన్నచిన్న వంతె నలు నిర్మించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు కావాల్సిన ప్రతి మౌలిక సదుపాయాన్ని అందించే బాధ్యత తీసుకు న్నానని, మీరంతా సహకరిస్తే మీ సమస్యల న్నీ పూర్తిస్థాయిలో పరిష్కరించడం జరుగు తుందని అన్నారు. ఎమ్మెల్యే తో పాటు సీతానగరం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# టపాసులు కాల్చేటప్పుడు అజాగ్రత్త వహిస్తే కంటి సమస్యలు వచ్చే ప్రమాదం



రాజాం,ఎల్లోసింగం

ఇంటిల్లిపాదిదీపావళిసంబరాలుచేసుకుంటు న్న పండగ ఆనందాన్ని గుర్తుంచుకోవడం కోసం కళ్ళ రక్షణకు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రోటరీ క్లబ్ కార్యదర్శి ఆఫ్తాల్మిక్ అధికారి సప్పటి వసంతరావు అన్నారు. ఈ సందర్భంగా దీపావళి పండుగలో బొమ్మలు, రాకెట్లు, ఫైర్ వర్కర్లు సంబరాలు వాతావరణం పెంచడం ద్వారా అనేకమంది చిన్నారులు. యువత, వృద్ధులు కంటి గాయాలు బారినపడిన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఎక్కువ మంది చిన్నారులు కంటి సమస్యలు ఎదుర్కోవడం, అంధత్వం నకు గురవ్వడం జరుగు తోందన్నారు. ఇది బాధాకరమైనదని చెప్పారు. కావున ప్రతీ ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

1. పటాసులు నిల్వచేయు లేదా విక్రయించే ప్రదేశాల్లో ప్రభుత్వం యొక్క మార్గదర్శకాలు కనుగుణంగా తగిన స్థలాన్ని ఏర్పాటు చేసుకోవడం ద్వారా అగ్ని ప్రమాదాలు సంభవించకుండా నిరోధించగలరు.
2. నాణ్యతతో కూడిన బ్రాండ్ కంపెనీ పటాసులు మాత్రమే ఉపయోగించాలి.
3. పటాసులు కాల్చినప్పుడు దూరం పాటించాలి.
4. పటాసులు ఉపయోగించే ముందు మరియు తర్వాత వాటిని తగిన విధంగా పారద్రోలాలి
5. పటాసులు మరి ఇతర పేలుడు పదార్థాలను పిల్లలు మరియు వృద్ధులుండే వాడరాదు.
6. పటాసులు కాల్చినప్పుడు తప్పకుండా కాటన్ దుస్తులు ధరించాలి. దగ్గరలో నీళ్లతో బకెట్ ఉ ంచుకోవాలి.
7. దీపావళి పటాసులను పిల్లలు, పెద్ద సమక్షంలో వాడేలా చూడాలి.
8. పటాసులు కాల్చినప్పుడు రక్షణ కంటి అద్దాలు తప్పకుండా ధరించాలి.
9. పటాసులు చేతుల్లో పెట్టి కాల్చరాదు.
10. పొరపాటున పటాసులు వలన కంటికి గాయాలు తగిలినచో వెంటనే నేత్ర వైద్య నిపుణులను సంప్రదించాలి. సొంత వైద్యం చేయరాదు. నిర్లక్ష్యం చేసినచో కార్నియా అందత్వం లేదా శాశ్వత అందత్వం బారిన పడగలరు.
11. దీపావళి సంబరాలు పర్యావరణ పరిరక్షణకు విఘాతం కాకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరు పాటించాలి

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొన్న

## నగరపాలక సంస్థ కమీషనర్ మౌర్య

**తిరుపతి,ఎల్లో సింగం**
సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ భాగంగా తగ్గింపు రేట్లపై నెల రోజులు పాటు అనేక కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించడ%శీ% జరిగిందనీ, ప్రతి ఒక్కరికి జీఎస్టీ తగ్గింపు ఫలాల గురించి ఇంకా విస్తృతంగా ప్రచారం జరిగేలా చూడాలని నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య తెలిపారు.ఆదివారం కచ్చపీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జీఎస్టీ అడిషనల్ కమిషనర్లు నాగేంద్ర, శర్మ , పర్యాటకశాఖ ఆర్ డి రమణ ప్రసాద్ తో కలిసి నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య.. మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ.. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ భాగంగా తగ్గింపు రేట్లపై నెల రోజులు పాటు అనేక కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ భాగంగా తగ్గింపు రేట్లపై నెల రోజులు పాటు అనేక కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించడంజరిగిందని తెలిపారు. 18 శాతం నుంచి 5 శాతం 12 శాతం నుంచి 5 శాతం 28 నుంచి 18 శాతం వరకు తగ్గింపు అనేది ఉందని తెలిపారు. ప్రతిరోజు నిత్యం వాడే టూత్ పేస్ట్ నుంచి మిల్క్, బిస్కెట్స్, చాక్లెట్స్, జిమ్ ఐటమ్స్, వాహనాలు కలంకారీ మీద తగ్గింపు అనేది ఉందని అన్నారు. ఇవన్నీ కూడా ప్రజలకు తెలియాలని తెలిపారు. దీపావళి పండుగ సందర్భంగా సందర్భంగా వాడే టపాకాయలు సంబంధించి పొల్యూషన్ తగ్గించడంలో భాగంగా గ్రీన్ టపాకాయలు ప్రతి ఒక్కరు వాడాలి. వాటి ధరలు చాలా వరకు తగ్గింపు ఉండేలా చూడాలని తెలిపారు. రూఫ్ టాప్ సోలార్ సిస్టంపై కూడా చాలా వరకు ధరలు తగ్గాయని దీనిపై కూడా అందరికీ తెలిసేలా అవగాహన కల్పించాలని తెలిపారు.జిఎస్టి అడిషనల్ కమీషనర్లు మాట్లాడుతూ.. అనేక రకాలైన వస్తువుల, సేవల మీద పన్ను రేట్లను తగ్గించి దాని ద్వారా పొదుపు ను సాధించి ఆ పొదుపు ద్వారా ఇంకొక రకంగా పెట్టుబడి పెట్టి సంతృప్తికరమైన ఆర్థిక ప్రగతిని సాధించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఉన్నతమైన అంకితభావంతో లక్ష్యంతో ప్రభుత్వం ఎన్నో రకాల వస్తువులు సేవలపై పన్ను రేట్లను తగ్గించి దానికి సంబంధించినటువంటి పన్ను రేట్లను తగ్గించి దానికి సంబంధించినటువంటి



ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజా ప్రయోజనాల నిమిత్తం జీఎస్టీ పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో తిరుపతి జిల్లాలో అయిదు వేల జీఎస్టీ కార్యక్రమాలను జరుపుకోవడం జరిగిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ ప్రధాన భూమికా అన్ని శాఖల సమన్వయంతో గ్రామ మరియు సచివాలయ సిబ్బంది తో కలిసి ప్రతి ఇంటింటికి వెళ్లి జీఎస్టీ ఫలాలు ఏ విధంగా అందించాలి అనే విషయాలపై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు.

---

# నాగలూటి గని కార్మికుల సమస్య ముఖ్యమంత్రి దృష్టికి

## నాపరతి గనుల్లో రాయల్టీ ఆపాలి

## మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి

**నంద్యాలఎల్లో సింగం**
నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలోని నాపరతి గనుల్లో ప్రభుత్వం వసూలు చేస్తున్న రాయల్టీనీ వెంటనే ఆపాలని, నాపరతి గనుల్లో పనిచేస్తున్న నిరుపేద గని కార్మికులను ప్రభుత్వమే ఆదుకోవాలని, నాగలూటి గని కార్మికుల సమస్య రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దృష్టికి తీసుకొని పోదామని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు.ఆదివారం నాగలూటి గ్రామంలో దామగట్ల, బ్రాహ్మణ కొట్కూరు, మిడ్తూరు, పీరసరావుపేట, నాగలూటి తదితర గ్రామాల నాపరతి గని కార్మికుల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంకు ముఖ్య అతిథిగా పాల్గొన్న బైరెడ్డి రాజశేఖరరెడ్డి రెడ్డి మాట్లాడుతూ రెక్కాడితే గాని డొక్కాడని గని కార్మికుల నుంచి గనుల శాఖ రాయల్టీ వసూలు చేయడం అన్యాయమన్నారు. నాపరతి గనుల్లో పనిచేసే కార్మికులకు ప్రభుత్వమే ప్రత్యేక రాయితీ ఇచ్చి ఆదుకోవాల్చిందిపోయి, గని కార్మికుల నుంచే ప్రభుత్వం రాయల్టీ వసూలు నాపరతి గనుల్లో పనిచేసే కార్మికులకు ప్రభుత్వమే ప్రత్యేక రాయితీ ఇచ్చి ఆదుకోవాల్చిందిపోయి, గని కార్మికుల నుంచే ప్రభుత్వం రాయల్టీ వసూలు చేయడం సరికాదన్నారు. వేలాది కుటుంబాలు తమ ఇల్లు, పొలాలు తాకట్టు పెట్టి వివిధ బ్యాంకులలో అప్పుచేసి ట్రాక్టర్లు కొని ఈ నాపతి గనులపై ఆధారపడ్డారనీ, రాయల్టీ కారణంగా నాగలుటి ప్రాంతంలో నాపరతి గనులు మూతపడితేనందికొట్కూరునియోజకవర్గం





లో వేలాది గని కార్మికుల కుటుంబాలు ట్రాక్టర్ల కోసం తెచ్చుకున్న అప్పు కట్టలేక, జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడాల్చి వస్తుందని, మీ కష్టం, నష్టం, మీకు జరుగుతున్న అన్యాయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి , రాష్ట్ర గనుల శాఖ, భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికీ తాను తీసుకెళ్లుతానని, మీకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటానని, ప్రభుత్వం ఆదుకోకుంటే అవసరమైతే న్యాయ స్థానం కడప తట్టుదామని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి నాగలూటి గని కార్మికులకు హామీ ఇచ్చారు.

---

# లొద్ద గిరిజనులతో మమేకమైన జిల్లా కలెక్టర్





**పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:**
సాలూరు మండలం లొద్ద గిరిజనులతో జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి మమేకమయ్యారు. గ్రామంలో ఉన్న ప్రతి గిరిజన కుటుంబాన్ని సందర్శించి, ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందుతున్నదీ, లేనిదీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. గృహాలు లేని వారందరికీ గృహాలను మంజూరు చేస్తామని చెప్పారు. వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్న ఆయన గిరిజనులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. స్వచ్ఛమైన ప్రేమాభిమానాలకు గిరిజనులు మారుపేరని కితాబిచ్చారు. లొద్ద జలపాతానికి పర్యాటకులు విచ్చేసేలా మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం లొద్ద జలపాతం ప్రాంతాన్ని కలెక్టర్ నడుచుకుంటూ వెళ్లి సందర్శించారు. ఇటువంటి సుందరమైన ప్రాంతానికి పర్యాటకుల తాకిడితో సందడిగా మారాలని, అందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా అటవీ శాఖ అధికారి జి.ఏ.పి.ప్రసూన, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

# కాలుష్య రహిత దీపావళికి పిలుపు..



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**
బొబ్బిలి బ్రహ్మ కుమారీ రాజయోగ సేవా కేంద్రం లో మట్టి జ్యోతులను వెలిగించి కాలుష్య రహిత సమాజమే ధ్యేయంగా దీపావళి ని జరుపుకోవాలని , అజ్ఞానపు చీకట్లు ను పారద్రోలి విజ్ఞానపు వెలుగులు పంచే జ్ఞాన జ్యోతులను వెలిగించి సత్య మైన దీపావళి ని బ్రహ్మ కుమారీ సభ్యులు అందరూ జరుపుకుని ప్రకృతికి, సమస్త జీవరాశుల పరిరక్షణకు తోడ్పడతామని నేతితో మట్టి దీపాలను వెలిగించి ప్రతిజ్ఞ చేశారు . ఈ కార్యక్రమంలో బొబ్బిలి రాజయోగ సేవా కేంద్రం ఇన్ ఛార్జ్ బీకే. రాజేశ్వరి అక్కయ్య ,మరియు బ్రహ్మ కుమారీ సభ్యులు అందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీకే రాజేశ్వరి మాట్లాడు తూ ఒక ఆత్మ జ్యోతిని పరమాత్మ జ్యోతితో వెలిగించుకుని ఇతర ఆత్మ జ్యోతులను వెలిగించడమే సత్యమైన దీపావళి అని ఆమె తెలియజేశారు.

# విశాఖలో 'గూగుల్ డేటా సెంటర్' రాష్ట్రానికి గర్వకారణం

## రంపచోడవరం మాజీ శాసనసభ్యులు చిన్నం బాబు రమేష్

**-రాష్ట్ర మరియు నియోజకవర్గ ప్రజలకు కార్యకర్తలకు దీపావళి శుభాకాంక్షలు**

**-ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన దీపావళి కానుక**

**-చంద్రబాబు ,లోకేష్‌కృషిఅభినందనీయం**

**-కీర్తిస్తున్న జాతీయ,అంతర్జాతీయ మీడియా**

**-ప్రపంచ స్థాయి ఐటీ హబ్ గా ఏర్పడనున్న ఆంధ్రప్రదేశ్**

**-గూగుల్ సెంటర్ విషయంలో వైసిపి నేతల సన్నాయి నొక్కులు**

రంపచోడవరం (ఎల్లో సింగం ప్రతినిధి): ముందుగా రాష్ట్ర ప్రజలకు నియోజకవర్గ ప్రజలకు కార్యకర్తలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి విశాఖలో 'గూగుల్ డేటా సెంటర్' ఏర్పాటుకానుండడం రాష్ట్రానికి గర్వకారణమని రంపచోడవరం మాజీ శాసనసభ్యులు చిన్నంబాబు రమేష్ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన దీపావళి కానుకగా ఆయన అభివర్ణించారు. ఈవిషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు , ఐటి మంత్రి లోకేష్ ల కృషి అభినందనీయమన్నారు.ఆ యన మాట్లాడుతూ దాదాపు ఒక లక్ష 30వేల కోట్లతో ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్ విశాఖలో ప్రారంభం కావడం భారత్ సాధించిన అతి గొప్ప విజయంగా పేర్కొన్నారు. దీని వలన దాదాపులక్షన్నర మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. భారతదేశాన్ని ఇబ్బందులకు గురిచేయాలని అగ్రరాజ్యాలు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో గూగుల్ ఏ ఐ టెక్నాలజి తో డేటా సెంటర్ ఏర్పాటుకి ముందుకు రావడం సంతోషకరమన్నారు. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు విషయంలో జాతీయ, అంతర్జాతీయ ప్రముఖ మీడియా సంస్థలు అన్ని ఆంధ్రప్రదేశ్ ను మెచ్చుకుంటూ, కీర్తిస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే బాబు రమేష్ సోదాహరణంగా ప్రస్తావించారు. ముఖ్యమంత్రిగా తొలిసారి బాధ్యతలు చేపట్టినప్పుడు 1998లో మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చారని, ఇప్పుడు గూగుల్ తెచ్చారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ తోపాటు విశాఖపట్నం కీర్తి పెరుగుతుందన్నారు. అయితే గూగుల్ డేటా సెంటర్ వస్తే పర్యావరణానికి హానికరమని వైసిపి నేతలు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని ఆయన విమర్శించారు.మరి జగన్మోహన్ రెడ్డి పర్యటనల కోసం వృక్షాలను కొట్టి వేసినప్పుడు పర్యావరణానికి నష్టం కలగలేదా అని ఆయన ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డికి గూగుల్ అంటే భయం అని ఆయన పేర్కొంటూ, ఎందుకంటే వారి చరిత్ర అంతా గూగుల్లో దొరుకుతుందని వ్యాఖ్యానించారు. మరోపక్క గూగుల్ తమ హయాంలో తెచ్చామని వైసిపి వాళ్ళు చెప్పడం శోచనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెడుతున్నట్లు స్వయంగా సుందర్ పిచాయ్ చెప్పారని, అలాగే తమిళనాడుకి చెందిన సుందర్ పిచాయ్ ఆంధ్రాలో గూగుల్ సెంటర్ ఏర్పాటు చేస్తుంటే,ప్రభుత్వం ఆంధ్రాలో గూగుల్ సెంటర్ ఏర్పాటు చేస్తుంటే,ప్రభుత్వం ఏం చేస్తోందని, తమిళనాడు ప్రభుత్వాన్ని అసెంబ్లీలో విపక్షాలు నిలదీశాయని దీన్ని బట్టి ఎవరి హయాంలో వచ్చిందో



అర్థం చేసుకోవచ్చని మాజీ ఎమ్మెల్యే చిన్నం బాబు రమేష్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబును ఐటీ విప్లవ కారుడిగా గుర్తించాలని, అలాగే తండ్రికి తనయుడిగా లోకేష్ పనిచేస్తున్నారని ఆయన అన్నారు.

# బాధితులకు అండగా సీఎం సహాయనిధి

## ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సీఎం సహాయ నిధి నుండి 62 మంది లబ్ధిదారులకు రూ 55,00,000/- పంపిణీ

చీరాల ఎల్లో సింగం

ఇప్పటివరకు 510 మందికి 5.35cr సీఎం సహా నిధి చీరాల నియోజకవర్గం నందు ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు సహకారంతో, చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారి చొరవతో కూటమి ప్రభుత్వం బాధితులకు సహాయం చేయటం జరిగింది. చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో 62 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన రూ 55,00,000/- CMRF చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని



మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు



నాయుడు గారు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి అని అన్నారు.అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది అండగానిలుస్తుందనిఅన్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి , చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపినాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పలువురికి విక్కుర్తి శ్రీనివాస్ పరామర్శ

అవనిగడ్డ: ఎల్లో సింగం న్యూస్

ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు, విక్కుర్తి వీర రాఘవయ్య ఫౌండేషన్ చైర్మన్ విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పలువురిని పరామర్శించారు.అవనిగడ్డ మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ భూపతి రేణుకయ్య మాతృమూర్తి భూపతి జానకమ్మ అనారోగ్య కారణాలతో ఇటీవల మరణించారు. రేణుకయ్యను శ్రీనివాస్ పరామర్శించి, జానకమ్మ మృతికి సంతాపం తెలియజేశారు.అదే గ్రామానికి చెందిన భూపతి వెంకట బసవయ్య అనారోగ్య కారణాలతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న విక్కుర్తి శ్రీనివాస్ వెంకట బసవయ్యను పరామర్శించి, అనారోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు.అవనిగడ్డ ఒకటవ వార్డుకు చెందిన కమ్మిలి వెంకటేశ్వరరావు సతీమణి రాజ్యలక్ష్మి ఇటీవల అనారోగ్య కారణాలతో ఆకస్మికంగా మృతి చెందారు. వెంకటేశ్వరరావు గృహంలో వెంకటేశ్వరరావు, కుమారులు రాధాకృష్ణ, ప్రతాప్ లను శ్రీనివాస్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం రాజ్యలక్ష్మి చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు.ఆయా కార్యక్రమాలలో విక్కుర్తి రాంబాబు, పులిగడ్డ చంద్ర, భూపతి నాంచారయ్య, రేపల్లె ముసలయ్య, భూపతి సాంబశివరావు, బొప్పన రమణ తదితరులు పాల్గొన్నారు.







విజయనగరం ఎల్లో సింగం న్యూస్

శ్రీ కూర్మనాథ స్వామి ఆలయ పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా కేంద్ర విమానా శాఖ మాత్యులు శ్రీ కింజరపు రామ్మోహన్ నాయుడు తో విజయనగరం శాసన సభ్యురాలు శ్రీ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు..

# దుష్ట శిక్షణ, శిష్ఠ రక్షణకు ప్రతీక దీపావళి...

## జగత్తిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి...ప్రతి ఇంటా ఆనంద దివ్వెలు వెలగాలి

### దీపావళి శుభాకాంక్షలు తెలిపిన గంట్యాడ మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర్ నాయుడు



**గజపతినగరం, గంట్యాడ మండలం**

దీపావళి పండుగ దుష్ట శిక్షణకు, శిష్ఠ రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని గంట్యాడ మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర్ నాయుడు పేర్కొన్నారు.నరకాసురుని ఆగడాలను భరించలేక దేవతలు శ్రీకృష్ణ సత్యభామలను ఆశ్రయించగా, సత్యభామ సమేతంగా శ్రీకృష్ణుల వారు ఆశ్వయుజ చతుర్థి నాడు యుద్ధంలో నరకాసురుని వధించి లోకానికి వెలుగులు నింపారన్నారు. నరకాసురుని అంతమొందించిన చతుర్థశిని నరకచతుర్దశి గా సంతోషంగా ప్రజలు జరుపుకుంటారన్నారు. జ్ఞానానికి, ఆనందానికి, వికాసానికి, విజయానికి ప్రతిరూపం దీపావళి అని అన్నారు. జగత్తును జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళిగా దీపావళి నిలుస్తోందన్నారు. ఎన్నో విజయోత్సవ చరిత్రలను కలిగిన దివ్య చరితావళి ఇది అని, ప్రజలందరికీ ప్రజానీకానికి శాంతి, సౌభాగ్యం, సకల శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి ఇంటా ఆనందపు కాంతులు వెదజల్లాలని, అజ్ఞానాంధకారాలు తొలగి విజ్ఞాన దీప్తులు వెలగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా గజపతినగరం నియోజకవర్గం మరియు గంట్యాడ మండల ప్రజలందరికీ శ్రీ కొండపల్లి భాస్కర్ నాయుడు గారు హృదయపూర్వకంగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

# కీ.శే. ఉద్ధండం బ్రహ్మయ్య విగ్రహ ఆవిష్కరణలో

## ముఖ్య అతిథిగా పాల్గొన్న బత్యాల



**చిట్వేల్ అక్టోబర్ 19 (ఎల్లో సింగం ప్రతినిధి)**

రాజంపేట మండలం తాళ్లపాక గ్రామంలో ,ఆదివారం టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కీ.శే. ఉద్ధండం బ్రహ్మయ్య గారి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన కుమారుడు ఉద్ధండం సుబ్రహ్మణ్యం గారి ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరవ శ్రీ బత్యాల చంగల్ రాయుడు ముఖ్య అతిథిగాహాజరయ్యారు.ముందుగా ఘాట్ వద్ద బత్యాల చంగల్ రాయుడు నివాళులర్పించి, అనంతరం జరిగిన సంస్మరణ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్ధండం బ్రహ్మయ్య ప్రజల అభ్యున్నతికై చేసిన సేవలను గుర్తుచేసి, ఆయనతో ఉన్న మధురమైన జ్ఞాపకాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు, అన్నమాచార్య యూనివర్సిటీ ఛాన్సలర్ చొప్పా గంగిరెడ్డి, శ్రీ అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ మోదుగుల పెంచలయ్య, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సుధాకర్, క్షత్రియ సంఘం రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ పారా సుబ్బానాయుడు, జనసేన పార్టీ నాయకులు అధికారి కృష్ణ, గుల్జార్ భాష, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యద్దల విజయసాగర్, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జ్ పూల భాస్కర్, సురేష్ రాజు, యల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.అలాగే గ్రామ ప్రజలు, బ్రహ్మయ్య గారి బంధుమిత్రులు మరియు వివిధ కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# పురపాలక సేవలను సులభతరం చేయడానికి

## రాష్ట్ర ప్రభుత్వం పురమిత్ర యాప్



**గుంటూరు, ఎల్లో సింగం (**

రాష్ట్ర వ్యాప్తంగా నగర ప్రజలకు పురపాలక సేవలను సులభతరం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పురమిత్ర యాప్ ని అందుబాటులోకి తెచ్చిందని, నగర ప్రజలు ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా ప్లే స్టోర్ లో డౌన్లోడ్ చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పురమిత్ర యాప్ ద్వారా ప్రజలు మున్సిపల్ సేవలు, ఫిర్యాదులు, పన్ను చెల్లింపులు, జనన, మరణ, వివాహ ధృవీకరణ పత్రాలు వంటి దాదాపు 122 పురపాలక సేవలు పొందవచ్చన్నారు. సమస్యలను ఫిర్యాదుతో పాటు ఫొటోలను కూడా అప్ లోడ్ చేయవచ్చని తెలిపారు. వీది దీపాలు, చెత్త పేరుకుపోవడం, రెవెన్యూ, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అంశాలపై ఫిర్యాదులు, సేవల కోసం దరఖాస్తు, వాటి పరిష్కార స్తితిని తెలుసుకోవానికి ట్రాకింగ్ కూడా సమస్యలను ఫిర్యాదుతో పాటు ఫొటోలను కూడా అప్ లోడ్ చేయవచ్చని తెలిపారు. వీది దీపాలు, చెత్త పేరుకుపోవడం, రెవెన్యూ, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అంశాలపై ఫిర్యాదులు, సేవల కోసం దరఖాస్తు, వాటి పరిష్కార స్తితిని తెలుసుకోవానికి ట్రాకింగ్ కూడా ఉంటుందన్నారు. ఫిర్యాదులు, సేవల పరిష్కారానికి నిర్దేశిత గడువు ఉంటుందన్నారు. ఆస్తి పన్ను, నీటి చార్జీలు, డి &ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, డ్రైనేజి చార్జీలు, ఆస్తి పన్ను మ్యూటేషన్ ఫీజు, షాప్ లీజులు, అగ్రిమెంట్ ఫీజులు, అడ్వర్టైజ్మెంట్ ట్యాక్స్ లను యాప్ ద్వారా ఇంటి వద్ద నుండే చెల్లించే అవకాశం ఉందని తెలిపారు. వచ్చే వారం నుండి వార్డ్ సచివాలయాల వారిగా ప్రజలకు యాప్ డౌన్లోడ్, వినియోగంపై అవగాహన కల్గిస్తామని తెలిపారు.

# వీరశైవ లింగాయత అభివృద్ధికి కృషి చేయాలి



**హొళగుంద ఎల్లో సింగం న్యూస్**

రాష్ట్రంలోని కుల జాబితాలో బీసీ డీ గా ఉన్న వీరశైవుల లింగాయత అభివృద్ధికి కృషి చేయాలని హొళగుంద మండల వీరశైవ లింగాయతుల సంఘం నాయకులు హెచ్ శివ శంకర గౌడ, గవి సిద్ధప్ప గౌడ్ ,జె బసవ, దొడ్డ బసప్ప, మంజునాథ్,జె.కుమారప్ప, నాగలీకర బసవ, తదితరులు మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యే వి ఎం ఎస్ రాజు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ అసెంబ్లీలో వీరశైవుల తరఫున గళం విప్పిన మొట్టమొదటి ఎమ్మెల్యే రాజు అని, వీరశైవుల అభ్యున్నతికి తమ ఒత్తుగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వీరశైవులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుచానూరులో ఆయుధ పూజ కార్యక్రమం

## ముఖ్య అతిథిగా ముని రత్నం రెడ్డి



**తిరుపతి (ఎల్లో సింగం)**

తిరుచానూరు గ్రామపంచాయతీ నందు ఆయుధ పూజ ముఖ్య అతిథులుగా విచ్చేసి నా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వన్నియ కుల క్షత్రియ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రగిరి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు తిరుచానూరు 7 వ వార్డ్ నెంబర్, పి ముని రత్నం రెడ్డి ,మరియు వార్డు నెంబర్ పసుపు చంద్రశేఖర్ ఎంపీటీసీ శేఖర్ రెడ్డి, పంచాయతీ సూపర్వైజర్లు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు వాహన పూజ తర్వాత పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫామ్ మరియు పూజ ప్రసాదాలు పంపిణీ చేయడం జరిగినది

# దీపావళి కానుక అందించిన

## తెలుగుదేశం పార్టీ నాయకులు సుబ్బు యాదవ్



**తిరుపతి రూరల్ (ఎల్లో సింగం)**

సప్తగిరి కాలనీ పంచాయతీ సచివాలయం శానిటైజర్ సిబ్బందికి దీపావళి కానుక ను అందించిన తెలుగు దేశం పార్టీ నాయకులు ఆదివారం సప్తగిరి కాలనీ పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సప్తగిరి కాలనీ పంచాయతీ సచివాలయం శానిటైజర్ సిబ్బందికి నరక చతుర్దశి దీపావళి సందర్భంగా.సోనా మసూర్ బియ్యం 5%ఖస్త్ర%,నూనె ప్యాకెట్.గోధుమపిండి .కందిపప్పు,సేమియా ప్యాకెట్.బెల్లం. నెయ్యి ప్యాకెట్, రకాల తో కలిగిన వస్తువులను అందించి అందరికీ సప్తగిరి కాలనీ పంచాయతీ తెలుగుదేశం పార్టీ తరుపున దీపావళి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందిలిఈ యొక్క కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులు పాల ముంతల సుబ్బు యాదవ్ సప్తగిరి కాలనీ పంచాయతీ అధ్యక్షులు అల్లా బాషా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, కేశవ, గోపి, రామ్మూర్తి,దేవికా చౌదరి, వెంకట సుబ్బమ్మ, డాలర్ భాను, ప్రసాద్, జై చంద్ర, రమేష్, సుబ్రమణ్యం ఆచారి, పుష్పమ్మ, రవి, వెంకటాచలం, అమ్ములు, తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారులి

# విశాఖలో ఆసియా ఖండంలోనే రెండవ అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్!!

## టీడీపి నాయకురాలు గులివిందల లీలావతి



విజయవాడ ఎల్లో సింగం

విశాఖలో ఆసియా ఖండంలోనే రెండవ అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ ని స్థాపించడం వల్ల రెండు లక్షల మంది యువతకు ఉద్యోగాలు ప్రత్యక్షంగా దొరికితే, పరోక్షంగా ఈ రెండు లక్షల మంది కోసం అనేక అనేక వ్యాపారస్తులు కి జీవనోపాధి దొరికినట్లే కదా!యువ గళం లో నారా లోకేష్ బాబు ప్రజలకు మాట ఇచ్చిన ప్రకారం ఈ ఐదు సంవత్సరాలలో 20 లక్షల మందికి కచ్చితంగా ఉద్యోగాలు వచ్చేలాగా చేస్తారు అని డే బై డే నిరూపించుకుంటున్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16,000 మంది కొత్త టీచర్ల నియామకం ద్వారా విద్యార్థులకు చక్కని భవిష్యత్తుని ఏర్పరిచారు. నేటి బాలలే రేపటి పౌరులు. వారిని తీర్చిదిద్దడానికి సరైన ఉపాధ్యాయులు అవసరమే కదా మరి! సి ఆర్ డి ఏ భవన నిర్మాణానికి 257 కోట్లు ఖర్చుపెట్టి అమరావతి రాజధాని పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర ప్రజలకు తెలియజేశారు. కర్నూలులో 1300 కోట్ల రూపాయలు పైగా ప్రధానమంత్రి గారిచే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయించారు. సూపర్ జిఎస్టి ద్వారా మన రాష్ట్రానికి ఎనిమిది వేల కోట్ల రూపాయలు ఆదాయం పెరుగుతుంది. తద్వారా పేద మధ్యతరగతి ప్రజలకు ప్రతినెల 2000 నుంచి 10000 రూపాయల వరకు ఖర్చు ఆదా అవుతుంది. ఈ విషయాన్ని 60 వేల మీటింగ్ లో ద్వారా రాష్ట్రమంతటా ఉన్న ప్రజలకు తెలియచేసేలాగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఈ రోజున ఆంధ్రప్రదేశ్లో డబుల్ ఇంజన్ సర్కార్ మాత్రమే కాదు డబల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ లాంటి గవర్నమెంట్ నడుస్తోంది అని చెప్పడానికి రోజురోజుకి జరుగుతున్న ఈ అభివృద్ధి కార్యక్రమాలే నిదర్శనం.

# ముస్లిం మైనార్టీ అమీర్ గా ముల్ల సాదిక్

హొళగుంద ఎల్లో సింగం న్యూస్



అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు ఐన అల్లా పేరిట,ఆయన ఆధీనంలో...సర్వ కార్యములు చేయబడతాయని నూతనంగా ఎన్నుకోబడిన ముస్లిం మైనార్టీ అమీర్ ముల్ల సాదిక్ అన్నారు ఈ సందర్భంగా ఆదివారం హొళగుంద మండలకేంద్రంలోని బస్టాండ్ లోని మస్జీద్ ఏ సల్ఫియా నందు అన్ని మసీదులకు సంబంధించి పెద్దల సమక్షంలో మండలం యొక్క ముస్లిం అమీర్ (మత పెద్ద)ను రాష్ట్ర మైనారిటీ అమీర్ సారథ్యంలో ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు

అమీర్ గా ముల్లా సాదిక్ (హీరో హొండా షోరూం).

సెక్రటరీగా – సమీవుల్లా జామాయి.

నాయాబ్ అమీర్ గా – 1. ముల్లా వలి. 2. అబ్దుల్ సుభాన్.

ట్రెజరర్ గా. – కూడ్లూరు ఉమర్.

జాయింట్ సెక్రటరీగా. 1. కె జాకీర్ 2. హెచ్. అమాన్

# చిన్న హేట గ్రామపంచాయతీ అభివృద్ధికి తోడ్పాటు అందించండి

## గ్రామ సర్పంచ్ డి ఏస్ హేసన్

హొళగుంద ఎల్లో సింగం



హొళగుంద మండలం చిన్నహేట గ్రామపంచాయతీ అభివృద్ధికి తోడ్పాటు అందించండి గ్రామ సర్పంచ్ హేసన్ అన్నారు ఈ సందర్భంగా ఆలూరు లోని ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి మరియు రాష్ట్ర టిడిపి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వైకుంఠం శివ ప్రసాద్ ను చిన్నహేట గ్రామ సీనియర్ టిడిపి నాయకులు డిఎస్ భాష, సర్పంచ్ డిఎస్ హేసన్, టిడిపి మైనార్టీ నాయకులు బి ఎం రామతుల్లా, హేసన్ కలిసి శాలువా కప్పి పూలహారాలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న హ్యాట, పెద్దహ్యాట బిజీ హళ్లి గ్రామ సమస్యలను పరిష్కరించి గ్రామాభివృద్ధికి కృషి చెయ్యాలని విజ్ఞప్తి చేశారు.

# ముదినేపల్లి 'మండల ప్రజలందరికి దీపావళి శుభాకాంక్షలు"

## తెలియ చేసిన చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి

ముదినేపలి ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి:::

"మండల ప్రజలందరికి దీపావళి శుభాకాంక్షలు" తెలియ చేసిన చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి కైకలూరు నియోజక వర్గం ముదినేపల్లి తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి,యువనాయకులు ఆదిత్య చౌదరి ఆంధ్రరాష్ట్ర ప్రజలందరికి దీపావళి శుభాకాంక్షలు తెలియ చేస్తూ గత ప్రభుత్వం హయాములో ప్రజలందరూ ఎన్నో ఇబ్బందులకు గురి ఐయ్యారని, రాష్ట్ర అభివృద్ధి చెందకుండా నిర్వీర్యం చేసారని,ప్రజాస్వామ్య బద్దంగా పరిపాలన చేయకుండా నియంత పరిపాలన చేశారని,ఆంధ్రప్రదేశ్ ని అస్తవ్యస్తం చేశారని, ఎన్.డీ.ఎ.కూటమి ద్వారా చంద్రబాబు నాయుడు ఎంతో కష్టపడుతూ రాష్ట్రప్రజలు ఉన్నతంగా జీవించాలి అనే సంకల్పంతో అలుపెరగకుండా రాష్టాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారని, ముఖ్యమంత్రి చంద్రన్న ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా ప్రజా క్షేమంకొస క్రమశిక్షణతో ప్రజాస్వామ్యబద్దముగా కేంద్రం నుండి నిధులను తీసుకువస్తూ అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రన్న ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా ప్రజా క్షేమంకొస క్రమశిక్షణతో ప్రజాస్వామ్యబద్దముగా కేంద్రం నుండి నిధులను తీసుకువస్తూ అభివృద్ధి చేస్తున్నారన్నారు నిరుద్యోగ నిర్మూలన చేసి,ఉద్యోగ,ఉపాధి ద్వారా అందరి కుటుంబాల లో అమావాస్య చీకట్లు తొలగిపొయి దీపాల దివ్వెల వెలుగుల తో అందరి కుటుంబాలలో వెలుగును, సుఖ, సంతో షాలు, నింపాలని ఎన్.డీ.ఏ. కూటమితొ చంద్రన్న ప్రభుత్వం ద్వారా అసాధ్యాన్ని, సుసాధ్య చేస్తూ ముందుకు తీసుకువెళుతున్నారని, తెలుగుదేశం, ఎన్.డీ.ఏ. ద్వారానే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు రాష్టంలోని ప్రతి కుటుంబం లో ప్రతిరోజు దీపావళిగా సుఖ,



సంతోషాల తో, ఆయురారో గ్యాలతో,ఆనందంగా సిరి,సంపదలతో ఉండాలని కోరుకుంటూ, ప్రజలందరికి దీపావళి శుభాకాంక్షలు తెలియచేసారు ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి బొంగు రవి, పెదపాలపర్రు గ్రామ సర్పంచ్ గంట రాకేష్ కుమార్,ఉప సర్పంచ్ గన్నమనేని వెంకటేశ్వరరావు, తెలుగుదేశం

## దీపావళి పండగ వేళ మరో తీపి కబురు

### టీడీపి నాయకురాలు గులివిందల లీలావతి

విజయవాడ ఎల్లో సింగం



దీపావళి పండగ వేల మరో తీపి కబురు అందించిన ఏపీ సీఎం పరిశ్రమలకు ఎప్పటి నుంచో పెండింగ్ ఉన్న ఇండస్ట్రీస్ ఇన్స్టుమెంట్స్ విడుదలకు నిర్ణయం తొలి విడతగా రూ 1500 కోట్ల పారిశ్రామిక రాయితీల విడుదలకు చంద్రబాబు ఆదేశం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రగతి భాగస్వాములైన పారిశ్రామికవేత్తలకు అండగా నిలవనున్న లక్ష్యంతో కీలక నిర్ణయం తీసుకున్న సీఎం ప్రభుత్వ తాజా నిర్ణయంతో చిన్న మధ్య తరహా వ్యాపారులకు భారీ ఊరట లభిస్తుందని, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ డ్వాక్రా అంగన్వాడీ మహిళా అధ్యక్షురాలు,మరియు కాశీ విశ్వేశ్వర దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ నెంబర్ శ్రీమతి గులివిందల లీలావతి, సంతోషం వ్యక్తం చేశారు, సందర్భంగా సీఎం శ్రీ చంద్రబాబు నాయుడు గారికి, డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ గారికి, ఐటీ మంత్రివర్యులు శ్రీ లోకేష్ గారికి, సెంట్రల్ నియోజకవర్గ ప్రభుత్వ విప్ శ్రీ బోండా ఉమామహేశ్వరరావు గారికి, కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన

### ఎమ్మెల్యే సుజనాచౌదరి

విజయవాడ, ఎల్లో సింగం



మాజీ కేంద్ర మంత్రి వర్యులు విజయవాడపశ్చిమనియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ దీపావళిశు భాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికిచిహ్నంగా .. చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, దుష్ట శక్తులపై దైవ శక్తి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి ప్రతి ఇంటా ఆనందాల ,సిరులను కురిపించాలని కోరారు. ఈ దీపావళి పండుగ రాష్ట్ర ప్రజలందరితో పాటు పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు ఆయురారోగ్యా, ఐశ్వర్యాలను ఇవ్వాలని కోటి కాంతులను నింపాలని ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆకాంక్షించారు.

## ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

### పొనుగుపాటి శ్రీనివాస్

విజయవాడ, ఎల్లో సింగం



రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి శు భాకాంక్షలు.దుష్టశక్తులను పారద్రోలి కొత్త జీవితానికి స్వాగతం పలికే వెలుగుల రోజే దీపావళి పండగ..ఈ దీపావళి రోజున ప్రజలందరి జీవితాల్లో కష్టాల చీకట్లు తొలగిపోయి సంతోషాల వెలుగులు ప్రసరించాలని కోరుకుంటున్నాను. ఓ చిన్న దీపం ఆవిరవుతూ అందరికీ వెలుగు ఇస్తుందన్న ప్రేరణతో అందరం ముందుకు సాగుదాం.. చీకటిని తరిమేసి వెలుగులు నింపే పండుగగా, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని ఘనంగా జరుపుకుందాం..

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in